CELEBRATING 11TH YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 26 పేజీలు : 8+8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : హైదరాబాద్ సోమవారం 8 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 26 PAGES : 8+8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : HYDERABAD MON 8 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form : Hyderabad, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


# నిన్నటి వరకు ఒక లెక్క... గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క

## రెండేళ్ల పాలనపై సీఎం రేవంత్ సంచలన ట్వీట్...

- కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సందేశం
- హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు సర్వం సిద్ధం
- యువతకు కొలువులు, రైతులకు దన్ను, మహిళలకు భరోసా ఇచ్చామన్న ముఖ్యమంత్రి
- తెలంగాణను దేశ గ్రోత్ ఇంజిన్‌గా మార్చడమే లక్ష్యమని స్పష్టీకరణ
- గ్లోబల్ సమ్మిట్ తర్వాత తెలంగాణలో కొత్త లెక్క మొదలవుతుందని వ్యాఖ్య




**హైదరాబాద్ పెన్ పవర్:**సోమవారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్న ప్రతిష్ఠాత్మక ‘తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్’కు హైదరాబాద్ నగరం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. ఫ్యూచర్ సిటీ వేదికగా జరిగే ఈ సదస్సు కోసం దేశ, విదేశాల నుంచి ప్రతినిధులు తరలివస్తుండటంతో నగరం ఆధునిక హంగులను సంతరించుకుంది. ఈ కీలక తరుణంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ‘ఎక్స్’ వేదికగా ప్రజలకు హృదయపూర్వక సందేశాన్ని అందించారు. తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని వివరిస్తూ, భవిష్యత్ కార్యాచరణపై స్పష్టతనిచ్చారు.“జాతి కోసం... జనహితం కోసం... గొప్ప కలలు కనాలంటే ధైర్యం ఉండాలి... గొప్ప కార్యాలు చేయాలంటే మహా సంకల్పం కావాలి” అంటూ తన సందేశాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి, గత రెండేళ్లుగా అహర్నిశలు శ్రమించి తెలంగాణను ప్రగతి శిఖరాలపై నిలబెట్టేందుకు తపించానని పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో శిథిలమైన వ్యవస్థలను సరిదిద్ది, నిరుద్యోగ యువతకు కొలువుల జాతరతో కొత్త భరోసా కల్పించామని తెలిపారు. రుణభారంతో కుంగిపోయిన రైతులకు అండగా నిలిచి దేశానికే ఆదర్శంగా నిలిచామని గుర్తుచేశారు. ఆడబిడ్డల ఆకాంక్షలకు ఆర్థికంగా చేయూతనివ్వడంతో పాటు, కేవలం కొద్దిమందికే పరిమితమైన వ్యాపార రంగాన్ని బలోపేతం చేశామని వివరించారు.సామాజిక న్యాయం తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేస్తూ, బలహీన వర్గాల వందేళ్ల ఆకాంక్ష అయిన కులగణన చేపట్టామని, మాదిగ సోదరుల దశాబ్దాల ఉద్యమానికి ఎస్సీ వర్గీకరణ ద్వారా న్యాయం చేశామని తెలిపారు. విద్యను బతుకుదెరువుకు బ్రహ్మాస్త్రంగా భావించి, ‘యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల’ నిర్మాణానికి పునాదులు వేశామని, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీలకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు.

వివరాలు 2లో..



## మెస్సీతో రేవంత్ రెడ్డి టీం ఫుట్‌బాల్ మ్యాచ్... ఏర్పాట్లపై మంత్రుల సమీక్ష

- డిసెంబర్ 13న రేవంత్ రెడ్డి టీంతో లియోనెల్ మెస్సీ మ్యాచ్
- ఏర్పాట్లపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష
- మెస్సీకి కట్టుదిట్టమైన భద్రత.. అభిమానులకు ప్రత్యేక సూచనలు
- ‘తెలంగాణ రైజింగ్’ గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా మెస్సీని నియమించే అవకాశం

**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని జట్ల మధ్య జరగనున్న ఎగ్జిబిషన్ మ్యాచ్ ఏర్పాట్లపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి డి. శ్రీధర్ బాబు ఆదివారం సమీక్ష నిర్వహించారు. డిసెంబర్ 13న జరగనున్న ఈ మ్యాచ్ కోసం చేస్తున్న సన్నాహాలను తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి,

వివరాలు 2లో..

## మా పేరుతో మోసాలు... ఆ ప్రకటనలు నమ్మవద్దు
## మైత్రీ మూవీ మేకర్స్



- ఫేక్ క్యాస్టింగ్ కాల్స్‌పై హెచ్చరించిన మైత్రీ మూవీ మేకర్స్
- తమ అధికారిక హ్యాండిల్ ద్వారానే ప్రకటనలు ఇస్తామని స్పష్టం
- నిర్మాత నవీన్ యెర్నేని పేరిట నడుస్తున్న నకిలీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా
- మోసపూరిత ప్రొఫైల్స్‌ను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి
- అలాంటి ఖాతాలను రిపోర్ట్ చేయాలని సూచన

వివరాలు 2లో..

## హైదరాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు యువకుల దుర్మరణం




- హైదరాబాద్ లాలాపేటలో ఘోర రోడ్డు ప్రమాదం
- అతివేగంతో డివైడర్‌ను ఢీకొట్టిన కారు
- ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి
- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు, ఆసుపత్రిలో చికిత్స
- టిఫిన్ కోసం వెళ్తుండగా తెల్లవారుజామున ఘటన

**పెన్ పవర్ డెస్క్:**హైదరాబాద్ నగరంలో తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లాలాగూడ పోలీస్ స్టేష న్ పరిధిలోని లాలాపేటలో అతివేగంగా దూసుకొ చ్చిన ఓ కారు అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ దురెటనలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే మ ృతి చెందగా,

వివరాలు 2లో..

## హైదరాబాద్‌లో ఆగని ఇండిగో కష్టాలు... ఆదివారం 117 విమానాలు రద్దు

- హైదరాబాద్‌లో ఆరో రోజూ కొనసాగిన ఇండిగో విమానాల రద్దు
- ఆదివారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో 117 సర్వీసులు క్యాన్సిల్
- ప్రయాణికుల ఆందోళనతో ఎయిర్‌పోర్టులో పెరిగిన భద్రత
- ప్రత్యామ్నాయంగా ప్రత్యేక బస్సులు, రైళ్లు ఏర్పాటు
- విశాఖపట్నంలోనూ 10 ఇండిగో విమానాలు రద్దు

వివరాలు 2లో..




## డిసెంబరు 10 నాటికి పరిస్థితిని పూర్తిగా చక్కదిద్దుతాం

- ఇటీవలి అంతరాయాల తర్వాత గాడిన పడుతున్న ఇండిగో సేవలు
- 75 శాతానికి చేరిన విమానాల సమయపాలన
- 1,650కి పైగా విమానాలు నడపనున్నట్లు వెల్లడి
- డిసెంబర్ 10 నాటికి కార్యకలాపాలు పూర్తి సాధారణ స్థితికి
- ప్రయాణికులకు క్షమాపణలు చెప్పిన సంస్థ

**పెన్ పవర్ డెస్క్:**ఇటీవల భారీ అంతరాయాలతో ప్రయాణికుల ను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో.. తన కార్యకలాపాలను తిరిగి సాధారణ స్థితికి తీసుకొస్తోంది. తమ సేవల్లో స్థిరమైన, బలమైన మెరుగుదల కనిపిస్తోందని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. కార్యకలాపాలను పునరుద్ధరించే పనుల్లో వేగం

వివరాలు 2లో..




## హైదరాబాదులో అమెరికా కాన్సులేట్ రోడ్డుకు డొనాల్డ్ ట్రంప్ పేరు



- గ్లోబల్ సమ్మిట్ వేళ కీలక నిర్ణయాలు
- హైదరాబాద్‌లో ట్రంప్, గూగుల్ పేర్లతో వీధులు
- విప్రో, మైక్రోసాఫ్ట్ పేర్లపైనా భవిష్యత్తులో పరిశీలన
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా ప్రభుత్వ ప్రకటన
- రాష్ట్రాన్ని ఆవిష్కరణల కేంద్రంగా నిలపాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణను పెట్టుబడులకు ౧ మ్యస్థానంగా మార్చే వ్యూహంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రతిపాదనలు చేసింది. హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయానికి వెళ్లే రహదారికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు పెట్టాలని ఆదివారం నిర్ణయించింది. ఈ రహదారిని ఇకపై ‘డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ’గా పిలవనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ ప్రతిపాదన గురించి కేంద్ర విదేశాంగ శాఖకు, అమెరికా రాయబార కార్యాలయానికి త్వరలోనే

వివరాలు 2లో..

# కేసీఆర్ పోయి రేవంత్ వచ్చారంతే... అందులో మాత్రం మార్పేమీ లేదు

- ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మహాధర్నా
- కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ కుటుంబ, అవినీతి పార్టీలేనన్న కిషన్ రెడ్డి
- హామీల అమలుపై చర్చకు రావాలంటూ సీఎం రేవంత్‌కు సవాల్
- నిరుద్యోగ భృతి, పెన్షన్ల పెంపు ఏమైందని నిలదీత
- కేసీఆర్ పోయి రేవంత్ వచ్చినా, పాలనలో మార్పు లేదని విమర్శ

**హైదరాబాద్ పెన్ పవర్:**కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఎలాంటి తేడా లేదని, ఈ రెండూ కుటుంబ, అవినీతి పార్టీలేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద బీజేపీ ‘రెండేళ్ల కాంగ్రెస్ నయవంచన పాలన’ పేరుతో ఆదివారం మహా ధర్నా నిర్వహించింది.

వివరాలు 2లో..



## డిసెంబరు 9న ‘విజయ్ దివస్’... రాష్ట్రవ్యాప్త సంబరాలకు పిలుపునిచ్చిన కేటీఆర్



- కేసీఆర్ దీక్ష ఫలితంగా వచ్చిన విజయాన్ని స్మరించుకోవాలని కేటీఆర్ సూచన
- ప్రతి నియోజకవర్గంలో సంబరాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు ఆదేశం
- వేడుకల నిర్వహణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేస్తున్న బీఆర్ఎస్

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన వెలువడిన చారిత్రక దినమైన డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా ‘విజయ్ దివస్’ వేడుకలను ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ సాధన కోసం కేసీఆర్ చేసిన ఆమరణ నిరాహార దీక్ష ఫలించిన రోజును పండుగలా జరుపుకోవాలని ఆయన సూచించారు.ఈ మేరకు ఆదివారం పార్టీ నాయకులతో సమావేశమైన కేటీఆర్, ప్రతి నియోజకవర్గ, మండల, మున్సిపాలిటీ స్థాయిలో

వివరాలు 2లో..

## స్పీకర్‌కు హరీశ్ రావు ఘాటు లేఖ... ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై ఫైర్

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ
- శాసనసభలో తీవ్రమైన లోపాలున్నాయని ఆరోపణ
- ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటులో జాప్యంపై తీవ్ర ఆగ్రహం
- సభా కమిటీలు, డిప్యూటీ స్పీకర్ నియామకాలు చేపట్టలేదని విమర్శ
- తక్షణమే 8 అంశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్




**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీశ్ రావు ఘాటు లేఖ రాశారు. గడిచిన రెండేళ్లుగా శాసనసభలో తీవ్రమైన లోపాలు జరుగుతున్నాయని, ఇది శాసనసభ రాజ్యాంగబద్ధమైన విశ్వసనీయతను దెబ్బతీస్తోందని ఆయన ఆరోపించారు. స్పీకర్‌గా ప్రసాద్ కుమార్ రెండేళ్లు పూర్తి చేసుకున్న సందరరేగా ఈ లేఖను విడుదల చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడంలో జరుగుతున్న

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# 'అమరావతి'పై అదే డౌట్... !

ఏపీ రాజధాని అమరావతి విషయంలో వైసీపీ అధినేత మళ్లీ అదే సందేహాన్ని మిగిల్చారు. సుదీర్ఘంగా మీడియాతో మాట్లాడిన జగన్ రాజధాని విషయానికి వచ్చేసరికి తమ స్టాండ్ ఏమిటో చెప్పకపోవడం అదేవిధంగా గతంలో తాను చేసిన మూడు రాజధానుల ప్రకటన విషయాన్ని ప్రస్తావించకపోవడం విశేషం. నిజానికి ఒక ఓటమి తర్వాత తప్పులు సరిచేసుకుంటూ రాజకీయ పార్టీలు, నాయకులు ముందుకు సాగుతారు. ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటారు.ప్రజల నాడిని పట్టుకుని దానికి అనుగుణంగా అడుగులు వేస్తారు. ఈ విషయంలో ఇతర పార్టీలు ఎలా ఉన్నప్పటికీ వైసీపీలో మాత్రం ఆ తరహా మార్పులు కనిపించడం లేదనేది ప్రధాన విమర్శ. తాను పట్టుకున్న కుందేలుకు మూడు కాళ్ళే అన్నట్టుగా జగన్ వ్యవహరిస్తున్నారు అన్నది కూడా రాజకీయ వర్గాల్లో ఉన్న చర్చ. తాజాగా గురువారం రెండున్నర గంటల పాటు మీడియాతో మాట్లాడిన జగన్ అమరావతి రాజధాని విషయంలో అదనపు భూసేకరణను తప్పుపట్టారు.చంద్రబాబు ఎందుకు ఇలా చేస్తున్నారని ప్రశ్నించారు మొదటి విడత తీసుకున్న భూములకే న్యాయం చేయలేదని ఇప్పుడు రెండో విడతలో భూములు ఎందుకని ఆయన ప్రశ్నించారు. అయితే అసలు అమరావతి విషయంలో వైసిపి ఎలాంటి నిర్ణయంతో ఉంది వచ్చే ఎన్నికల్లో తాము కోరుకున్నట్టుగా ప్రజలు గెలిపిస్తే అమరావతి విషయంలో ఎటువంటి పంథాలు అనుసరిస్తారు? అనే విషయాన్ని ముందు తేల్చాల్సిన అవసరం వైసీపీకి ఎంతో ఉంది. గత ఎన్నికల సమయంలో వైసీపీని తీవ్రంగా దెబ్బ కొట్టిన అమరావతి వ్యవహారం.. భవిష్యత్తులో ఆ పార్టీని పట్టి పీడిస్తుంది అన్నది వాస్తవం.ఈ విషయాన్ని వదిలేసి లేనిపోని విమర్శలను రైతులని రెచ్చగొట్టేలాగా ఆయన వ్యాఖ్యానించడానికి పరిశీలకులు తప్పుపడుతున్నారు. ముందు అమరావతి విషయంలో వైసిపి స్టాండ్ ఏంటి అనేది చెప్పి ఆ తర్వాత ప్రభుత్వాన్ని ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను విమర్శిస్తే ఎవరైనా అర్థం చేసుకుంటారని లేకపోతే జగన్ విషయంలో గతంలో ఉన్న అభిప్రాయమే మరింత బలపడుతుంది అన్నది పరిశీలకులు చెబుతున్నా మాట. మరి ఏం చేస్తారనేది చూడాలి.

# కేసీఆర్ పోయి రేవంత్ వచ్చారంతే...
# అందులో మాత్రం మార్పేమీ లేదు

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చని హామీలపై ఒక చార్జ్‌షీట్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని ఎలా దోచుకుందో చూశామని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలోనూ అదే జరుగుతోందని ఆరోపించారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ, ఇప్పుడు అప్పుల రాష్ట్రంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలకు ఏం చేశారని 'ప్రజా పాలన' పేరుతో ఉత్సవాలు నిర్వహిస్తున్నారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆయన మండిపడ్డారు. "కేసీఆర్ పోయి రేవంత్ రెడ్డి వచ్చారంతే.. పాలనలో, దోపిడీలో ఎలాంటి మార్పు లేదు" అని ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో ఎందుకు రాజీనామా చేయించలేదని సీఎంను నిలదీశారు.

నిరుద్యోగ భృతి రూ.4 వేలు, వృద్ధులు, వికలాంగులకు పెన్షన్ల పెంపు, ఉద్యోగాల భర్తీ వంటి హామీల గతి ఏమైందని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. బెల్ట్ షాపులను రద్దు చేస్తామని చెప్పి, ఇప్పుడు మద్యం అమ్మకాలతో కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారని విమర్శించారు. ఈ రెండేళ్లలో ఇచ్చిన హామీలు అమలు చేసి ఉంటే, తనతో బహిరంగ చర్చకు రావాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఈ ధర్నాలో బీజేపీ ఎమ్మెల్యేలు, నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఆగని ఇండిగో కష్టాలు...
# ఆదివారం 117 విమానాలు రద్దు

హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో ఇండిగో విమానాల రద్దు పరంపర ఆరో రోజూ కొనసాగింది. ఆదివారం ఏకంగా 117 సర్వీసులను రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర గందరగోళానికి గురయ్యారు. వరుసగా విమానాలు రద్దు కావడంతో వేలాది మంది తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవాల్సి వచ్చింది.ఎయిర్‌పోర్ట్ అధికారుల వివరాల ప్రకారం, ఆదివారం రద్దయిన విమానాల్లో 61 బయలుదేరేవి (డిపార్చర్స్), 56 వచ్చేవి (అరైవల్స్) ఉన్నాయి. శుక్రవారం (155), శనివారం (144) రద్దులతో పోలిస్తే ఈ సంఖ్య కాస్త తక్కువే అయినప్పటికీ, ప్రయాణికుల ఇబ్బందులు మాత్రం తగ్గలేదు. డిసెంబర్ 2 నుంచి ఇప్పటివరకు శంషాబాద్ విమానాశ్రయంలో 500కు పైగా ఇండిగో సర్వీసులు రద్దయ్యాయి.విమానాల రద్దుతో ఆగ్రహానికి గురైన ప్రయాణికులు ఇండిగో సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. దీంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (%జ×ూఖీ%) అదనపు భద్రతను ఏర్పాటు చేసింది. ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, విశాఖపట్నం, గోవా వంటి కీలక మార్గాల్లో సర్వీసులు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్రంగా నష్టపోయారు. మరోవైపు, విశాఖపట్నం విమానాశ్రయంలో కూడా 10 ఇండిగో సర్వీసులు రద్దయ్యాయి.ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని స్పైస్‌జెట్ అదనపు విమానాలను నడుపుతోంది. రోడ్డు రవాణా సంస్థ (%=ుజ%) బెంగళూరు, చెన్నై, విజయవాడ, రాజమండ్రి వంటి నగరాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. దక్షిణ మధ్య రైల్వే కూడా చెన్నై, ముంబై, కోల్‌కతాలకు ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. విమానాశ్రయంలో చిక్కుకుపోయిన అయ్యప్ప భక్తుల కోసం కొచ్చికి కొన్ని ప్రత్యేక విమానాలను నడిపారు.తమ వ్యవస్థను స్థిరీకరించేందుకే కార్యకలాపాలను తగ్గించామని, త్వరలోనే షెడ్యూళ్లను సాధారణ స్థితికి తీసుకొస్తామని ఇండిగో సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది.

## నిన్నటి వరకు ఒక లెక్క...
## గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క

- మొదటి పేజి తరువాయి

స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వం అనే మూల సిద్ధాంతాలతో ముందుకు సాగుతూ, ప్రజాకవి అందెశ్రీ రచించిన 'జయ జయహే తెలంగాణ' గీతానికి రాష్ట్ర అధికారిక గీతంగా గుర్తింపునిచ్చామని చెప్పారు. ఈ రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రస్తావిస్తూ, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నధాన్యాలకు రూ.500 బోనస్, కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చే పథకాలు తమ పాలనకు నిదర్శనాలని అన్నారు. కేవలం నేటి అవసరాలు తీర్చడమే కాకుండా, 2047 నాటికి స్వతంత్ర భారతావని వందేళ్ల మైలురాయికి చేరేనాటికి తెలంగాణ ఎలా ఉండాలనే దానిపై లోతైన అధ్యయనంతో ఒక మార్గదర్శక పత్రాన్ని సిద్ధం చేశామని వెల్లడించారు. "గత పాలకులు కలలో కూడా ఊహించని విజన్‌కు ప్రాణం పోసి, చ%ువశ్రీఋఅస్త్రుఋ=అంఅఅస్త్ర% ప్రణాళికలతో ప్రపంచ వేదికపై రీసౌండ్ చేయడానికి సిద్ధమయ్యాం. నిన్నటి వరకు ఒక లెక్క... రేపటి గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క" అని సీఎం తన పోస్ట్‌లో పేర్కొన్నారు. రాష్ట్రంలోని నాలుగు కోట్ల ప్రజలు ఇచ్చిన ఓటు, వారి ఆశీర్వాదాలే తనకు ధైర్యాన్ని, సంకల్పాన్ని ఇచ్చాయని, వారి ప్రేమాభిమానాలే తనకు సర్వస్వమని తెలిపారు. "తెలంగాణ నాకు తోడుగా ఉన్నంత వరకు... ఈ గొంతులో ఊపిరి ఉన్నంత వరకు... '%ుజుూాచీ+ూచీూ =×ూ×చీ+%'కు తిరుగు లేదు" అని తన సందేశాన్ని ముగించారు.

## మెస్సీతో రేవంత్ రెడ్డి టీం ఫుట్‌బాల్ మ్యాచ్...
# ఏర్పాట్లపై మంత్రుల సమీక్ష

- మొదటి పేజి తరువాయి

రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తదితర ఉన్నతాధికారులు మంత్రులకు వివరించారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, వేలాది మంది అభిమానులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, భద్రత, సౌకర్యం దృష్ట్యా అందరూ ముందుగానే వచ్చి తమ సీట్లలో కూర్చోవాలని సూచించారు. మెస్సీకి కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తామని, ఆయనతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర వీఐపీల రాకపోకల కోసం ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు భద్రతా ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షిస్తున్నారని అన్నారు.'తెలంగాణ రైజింగ్' వేడుకల్లో భాగంగా ఈ మ్యాచ్ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడానికి మెస్సీ స్వయంగా ఆసక్తి చూపారని భట్టి పేర్కొన్నారు.

ఈ మ్యాచ్‌తో పాటు 'తెలంగాణ రైజింగ్' కార్యక్రమానికి మెస్సీని గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. క్రీడలు, పర్యాటకం, పెట్టుబడుల ద్వారా రాష్ట్ర ప్రతిష్ఠను ప్రపంచానికి చాటిచెప్పేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారు.

ఈ మ్యాచ్ కేవలం స్నేహపూర్వకమైనదే కాదని, ఒక సామాజిక లక్ష్యం కోసం మెస్సీ ఇక్కడికి వస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 'రేవంత్ రెడ్డి 9 వర్సెస్ లియోనెల్ మెస్సీ 10' పేరుతో జరిగే ఈ మ్యాచ్‌లో సీఎం జెర్సీ నంబర్ 9 ధరించనుండగా, మెస్సీ తన ఫేమస్ జెర్సీ నంబర్ 10తో బరిలోకి దిగనున్నారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి ఎంపిక చేసిన కొంతమంది విద్యార్థులకు సీఎం జట్టులో ఆడే అవకాశం కల్పించనున్నారు.

# డిసెంబరు 9న 'విజయ్ దివస్'... రాష్ట్రవ్యాప్త సంబరాలకు పిలుపునిచ్చిన కేటీఆర్

- మొదటి పేజి తరువాయి

సంబరాలు చేపట్టాలని ఆదేశించారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో డిసెంబర్ 9 ఒక మైలురాయి అని, ఆ రోజును ప్రజలందరూ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ప్రత్యేక రాష్ట్రం కోసం కేసీఆర్ 2009 నవంబర్ 29న నిరాహార దీక్ష ప్రారంభించగా, తీవ్రమైన ఉద్యమ ఒత్తిడి నేపథ్యంలో 10 రోజుల తర్వాత డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ చారిత్రక నేపథ్యాన్ని స్మరించుకుంటూ వేడుకలు జరపాలని కేటీఆర్ తెలిపారు. "తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం చేసిన పోరాట ఫలితాలు మనకు గర్వకారణం. దీక్ష ద్వారా సాధించిన విజయాన్ని జరుపుకుందాం" అని ఆయన అన్నారు.ఈ వేడుకల నిర్వహణ కోసం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తోంది. పార్టీ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ వేడుకలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని పార్టీ నాయకులు భావిస్తున్నారు.

## హైదరాబాదులో అమెరికా కాన్సులేట్
# రోడ్డుకు డొనాల్డ్ ట్రంప్ పేరు

- మొదటి పేజి తరువాయి

లేఖ రాయనున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) ఒక ప్రకటనలో పేర్కొంది.ఈ నిర్ణయంతో పాటు మరికొన్ని కీలక రహదారులకు కూడా ప్రముఖుల, సంస్థల పేర్లను ఖరారు చేశారు. రావిర్యాల వద్ద నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డును, ప్రతిపాదిత రీజనల్ రింగ్ రోడ్డును కలిపే గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు పద్మభూషణ్ రతన్ టాటా పేరు పెట్టనున్నారు. ఇప్పటికే రవిర్యాల వద్ద ఉన్న ఇంటర్‌ఛేంజ్‌కు 'టాటా ఇంటర్‌ఛేంజ్' అని పేరు ఉన్న విషయం తెలిసిందే.అదేవిధంగా, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో గూగుల్ నిర్మిస్తున్న భారీ క్యాంపస్ సమీపంలోని రహదారికి 'గూగుల్ స్ట్రీట్' అని నామకరణం చేయనున్నారు. గత నెలలో ఢిల్లీలో జరిగిన యూఎస్–ఇండియా స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఫోరమ్ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని ముఖ్యమైన రోడ్లకు ప్రపంచస్థాయి కార్పొరేషన్ల పేర్లు పెడతామని ప్రకటించారు. దానికి అనుగుణంగానే ఈ నిర్ణయాలు తీసుకున్నారు. భవిష్యత్తులో 'మైక్రోసాఫ్ట్ రోడ్', 'విప్రో జంక్షన్' వంటి పేర్లను కూడా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

సోమవారం నుంచి హైదరాబాద్ సమీపంలో జరగనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు ముందు ఈ ప్రకటనలు వెలువడటం ప్రాధాన్యం సంతరించుకుంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో 44 దేశాల నుంచి 154 మంది అంతర్జాతీయ ప్రతినిధులు పాల్గొననున్నారు. ఈ సదస్సు ద్వారా రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలను ప్రపంచానికి చాటి చెప్పడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోంది.

# బాలీవుడ్ దర్శకుడు విక్రమ్ భట్, ఆయన భార్య అరెస్ట్

**రూ. 30 కోట్ల ఫ్రాడ్ కేసులో దర్శకుడు విక్రమ్ భట్, భార్య శ్వేతాంబరి అరెస్ట్**

**ఉదయ్‌పూర్‌కు చెందిన వ్యాపారవేత్త డాక్టర్ అజయ్ ముర్దియా ఫిర్యాదుతో చర్యలు**

**బయోపిక్ నిర్మిస్తానని చెప్పి మోసం చేశారని ఎఫ్ఐఆర్‌లో ఆరోపణ**

**ఆరోపణలు అవాస్తవమన్న విక్రమ్ భట్... తన వద్ద ఆధారాలున్నాయని వెల్లడి**



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రముఖ బాలీవుడ్ ఫిల్మ్‌మేకర్ విక్రమ్ భట్, ఆయన భార్య శ్వేతాంబరి భట్‌ను రాజస్థాన్ పోలీసులు అరెస్ట్ చేశారు. సుమారు రూ. 30 కోట్ల మోసం కేసుకు సంబంధించి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఉదయ్‌పూర్‌కు చెందిన ఇందిరా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ యజమాని డాక్టర్ అజయ్ ముర్దియా చేసిన ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకున్నారు.విక్రమ్ భట్ దంపతులను కస్టడీలోకి తీసుకున్న పోలీసులు, వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ట్రాన్సిట్ రిమాండ్ పొందిన తర్వాత వారిని ఉదయ్‌పూర్‌కు తరలించనున్నారు. ఈ కేసులో ఆరుగురు నిందితులకు పోలీసులు గతంలోనే నోటీసులు జారీ చేసి, డిసెంబర్ 8 లోగా హాజరుకావాలని ఆదేశించారు.

**కేసు నేపథ్యం ఏమిటి?**

డాక్టర్ అజయ్ ముర్దియా దివంగత భార్య జీవితంపై బయోపిక్ తీస్తామని విక్రమ్ భట్, ఆయన బృందం నమ్మించారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈ సినిమా ద్వారా రూ. 200 కోట్ల లాభాలు వస్తాయని చెప్పి, తన నుంచి రూ. 30 కోట్లు తీసుకుని మోసం చేశారని అజయ్ ముర్దియా ఆరోపించారు. ఈ మేరకు ఉదయ్‌పూర్‌లోని భూపాల్‌పురా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

**ఆరోపణలను ఖండించిన విక్రమ్ భట్**

ఈ ఆరోపణలపై విక్రమ్ భట్ స్పందించారు. మీడియాతో మాట్లాడుతూ, తనపై నమోదైన ఎఫ్ఐఆర్ తప్పుదారి పట్టించేలా ఉందని, అందులోని ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని కొట్టిపారేశారు. పోలీసులను నమ్మించడానికి నకిలీ పత్రాలు సృష్టించి ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. 'విరాట్' అనే సినిమాను డాక్టర్ అజయ్ ముర్దియానే మధ్యలో ఆపేశారని, టెక్నీషియన్లకు ఇంకా రూ. 250 కోట్లు చెల్లించాల్సి ఉందని విక్రమ్ ఆరోపించారు. ఆ బకాయిలు ఎగ్గొట్టేందుకే ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేయించారని ఆయన అన్నారు. తాను విచారణకు పూర్తిగా సహకరిస్తానని, తన వద్ద ఉన్న అన్ని ఆధారాలను పోలీసులకు చూపిస్తానని, అప్పుడు నిజానిజాలు బయటపడతాయని విక్రమ్ భట్ తెలిపారు.

# డిపిఎంఎస్ ద్వారా లేబర్ సెస్సు నిధుల దోపిడీ ఆపాలి

**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్ 07:**కాకినాడ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో నిర్మాణ కార్మికుల నెలవారీ సమావేశం ఆదివారం ఉదయం స్థానిక వీర్ కమల్ థియేటర్ వద్ద టీ. అన్నవరం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ %డ% కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ పాల్గొన్నారు.అధ్యక్షుడు అన్నవరం మాట్లాడుతూ ప్రతినెల మొదటి ఆదివారం వీర్ థియేటర్ వద్ద జరిగే ఈ సమావేశాలకు భవన నిర్మాణ కార్మికులు నిరంతరంగా హాజరవుతూ సమస్యలను పంచుకోవాలని, సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ప్రతి కార్మికుడు భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో సభ్యత్వం పొందాలని సూచించారు.కార్మికుల గుర్తింపు కార్డులు రిన్యువల్ చేయించుకోకపోతే పథకాలు వర్తించవని గుర్తుచేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ నిర్మాణ రంగం అత్యంత ప్రమాదకరమైన రంగమైందని, భవన నిర్మాణాల్లో జరిగే ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో కార్మికులకు రక్షణగా ఉండేందుకు 1996లోనే చట్టం ఏర్పడిందని,2009 నుండి పథకాలు అమలులోకి వచ్చినట్లు తెలిపారు. ద్వారా లేబర్ సెస్ వసూలు జరుగుతున్నా, ఆ నిధులు నిజంగా సంక్షేమ బోర్డు ఖాతాలకు చేరుతున్నాయా అన్న సందేహాలు ఉత్పన్నమవుతున్నాయని ఆయన అన్నారు. గత ప్రభుత్వం ఈ నిధులను పార్టీ కార్యకలాపాలకు దుర్వినియోగం చేసిందని విమర్శించారు. ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అయినా ఈ




దోపిడీని ఆపి, నిధులను కార్మికుల సంక్షేమానికి వినియోగించాలని ఆయన డిమాండ్ చేశారు.డిసెంబర్ 12న కాకినాడలో జరగనున్న భవన నిర్మాణ కార్మికుల పెద్ద సదస్సును జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని తాపీ మేస్త్రీలు,ఎలక్ట్రిషన్లు, పెయింటర్లు, కార్పెంటర్లు,టైల్స్%-%మార్బుల్స్%-%గ్రానైట్స్ వృత్తిదారులు, వెల్డర్లు, ప్లంబర్లు, మట్టి పని దారులు తదితర రంగాల కార్మికులు ఐక్యంగా తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి త్రిమూర్తులు,రమణ,నమ్మి బాలకృష్ణ,శ్రీనివాస్,యేసు,తోట శ్రీనివాస్,రామకృష్ణ, చిన్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం జిల్లా పై పునరాలోచించాలి

* సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ




**జీలుగుమిల్లి, పెన్ పవర్, డిసెంబర్ 7 :**నూతనంగా ఏర్పడే పోలవరం జిల్లా పై ప్రభుత్వం పునరాలసించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ పేర్కొన్నారు. సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం జీలుగుమిల్లిలో పోలవరం నియోజకవర్గం సమన్వయ కమిటీ సమావేశం మండల కార్యదర్శి కారం ధారయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కినేని వనజ మాట్లాడుతూ కార్మికుల కోసం బడుగు బలహీన వర్గాల కోసం సిపిఐ పార్టీ వంద సంవత్సరాల నుంచి పోరాడుతుందని పేర్కొన్నారు. వామ పక్షాలతోనూ ప్రజా సంఘాల తోనూ రాజకీయ పార్టీల తోనూ పేదల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేసిన పార్టీ సిపిఐ అని గుర్తు చేశారు. వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి గ్రామంలో సిపిఐ జెండాను ఆవిష్కరించాలని ఆమె పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసే పోలవరం జిల్లా భౌగోళికంగా అనేక ఇబ్బందులు నెలకొనే పరిస్థితి ఉందని పోలవరం జిల్లాపై పునరాలోచించాలి అని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు సరైన సౌకర్యాలు కల్పించడం లేదని ఆరోపించారు. ఒక ప్రాజెక్టులో రెండు రకాల సిద్ధాంతాలతో ప్రభుత్వం నడుస్తుందని ఆరోపించారు. ఒక ప్రాంతానికి కట్ ఆఫ్ డేట్ 2022 మరో ప్రాంతానికి 2017 కటాఫ్ డేటుతో 18 సంవత్సరాలు నిండిన వారికి ప్యాకేజీ అందిస్తామని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కృష్ణచైతన్య మాట్లాడుతూ జనవరి 18వ తేదీన ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు అత్యధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, రాష్ట్ర సమితి సభ్యులు ఎండీ మునీర్, జిల్లా కార్యవర్గ సభ్యులు బోడిక రాము, నాయకులు బి. యన్ సాగర్, కొప్పుల నాగరాజు, ఉకే చంద్రం, టి ఆంజనేయులు, లక్కు లక్ష్మణ రావు, జేవీ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యపై జనసేన పరిశీలన

* నర్సాపురం గ్రామాన్ని సందర్శించిన జనసేన మండల కమిటీ



**చింతూరు, పెన్ పవర్ డిసెంబర్ 6:**నర్సాపురం గ్రామాన్ని సందర్శించిన జనసేన మండల కమిటీ, గ్రామంలో ఉన్న సమస్యలను ప్రజలనుంచి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గ్రామంలో ఉన్న చేతి బోర్ రెండు నెలలుగా పనిచేయకపోవడంతో 20 కుటుంబాలు త్రాగునీటి కోసం 1 కిలోమీటర్ దూరం నడిచి వెళ్లి త్రాగు నీరు తెచ్చుకోవాల్సి వస్తోందని గ్రామస్థులు నాయకులకు తెలియజేశారు. ఈ బోర్ ద్వారా స్కూల్ విద్యార్థులు, అంగన్‌వాడీ పిల్లలకు కూడా త్రాగునీరు సమకూరుతుందని, తక్షణమే మరమ్మతులు అవసరమని గ్రామస్తులు కోరారు. సమస్యను స్పష్టంగా అర్థం చేసుకున్న జనసేన నాయకులు సంబంధిత అధికారులతో చర్చించి త్రాగునీటి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షులు తీగల రవి, మండల ప్రధాన కార్యదర్శి బేడే సతీష్, నరసాపురం జనసేన నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాలువగట్లు వెంబడి పార్నిశుధ్యం పారబోస్తున్నారు

**ఏలూరు డిసెంబర్ 7 పెన్ పవర్ :** పెదపాడు మండలం పెదపాడు పంచాయితీ పరిధిలోని రామచంద్రాపురం నుండి వీరమ్మకుంట వెళ్లే ప్రధాన రహదారి వెంబడి ఉన్న పంటకాలువ గట్టపై గ్రామంలో సేకరించిన పారిశుధ్యాన్ని పారబోయడంతో గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో సేకరించిన చెత్తా చెదారాలను కంపోస్ట యార్డుకు తరలించకుండా పంటకాలువలో వేయడంవల్ల పారిశుధ్యం తమ పొలాలకు చేరుతుందని ఆరోపిస్తున్నారు.గ్రామ పంచాయితీ అధికారి పర్యవేక్షణ లేక పోవడంతో పారిశు ధ్యకార్మికులు చెత్తా చెదారాలను గట్ట వెంబడి పోస్తూ,వాటిని తగుల బెట్టడం వంటి చర్యల వల్ల ప్రయాణీకులు,వాహన దారులు కాలుష్యం బారిన పడుతున్నామని వ్యాఖ్యానిస్తున్నారు.గ్రామ పంచాయితీల పర్యవేక్షణాధికారులు అటుగా ప్రయాణిస్తున్నా వీటి వంక కన్నేతి చూడడం లేదని,వాహనాలు వెళ్లే సమయంలో విపరీతంగా వచ్చే పొగ వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలకు గురవుతున్నారు.గ్రామ పంచాయితీలక పర్యవేక్షణాధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు.



## సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ ఆధ్యాత్మిక సేవలు ప్రశంసనీయం.

సుధాకర్ ఘన సన్మాన కార్యక్రమంలో పలువురు గౌరీ సంక్షేమ సంఘం నాయకులు.




**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 7:** ప్రముఖ పారిశ్రామికవేత్త, గొప్ప ఆధ్యాత్మికపరుడు సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ ఆధ్యాత్మిక సేవలు ప్రశంసనీయమని పలువురు గౌరీ సంక్షేమ సంఘం నాయకులు అన్నారు.గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలను పురస్కరించుకుని కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో సంపర సుధాకర్ శ్రీ వినాయక వర్మ కు ఘన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు గౌరీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ చిల్లంగి గ్రామంలో పుట్టి,ప్రముఖ పారిశ్రామికవేత్తగా ఎదిగి రాజమహేంద్రవరం, హైదరాబాద్ వంటి నగరాలలో బాగా స్థిరపడినప్పటికీ పుట్టిన గ్రామంలో సేవలు చేయడం అభినందనీయమన్నారు. చిల్లంగి గ్రామంలో వేంచేసియున్న శ్రీ గుబ్బాలమ్మ అమ్మవారికి సుమారు 11 లక్షల రూపాయలతో వెండి కిరీటం, అష్టలక్ష్మి అమ్మవారికి సుమారు 10 లక్షల 50వేల రూపాయలు విలువ చేసే 10 జతల బంగారు శతమానాలు,ముక్కుపుడకలు చిల్లంగి గౌరీ సంక్షేమ సంఘం కళ్యాణ మండపంలో లక్షా 50 వేలు విలువ చేసే 5 ఏసీలు బహుకరించడమే కాకుండా, చిల్లంగి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయములో నిర్మాణంలో ఉన్న అన్నదాన సత్రానికి 40 లక్షల రూపాయలు భారీ విరాళాలు ఇవ్వడం, కార్తీక మాసంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి లక్షా 75 వేల రూపాయలు, కిర్లంపూడి సంత మార్కెట్లో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి లక్షా 50,వేలు విరాళం, ప్రస్తుతం జరుగుతున్న గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలకు మూడు లక్షల పాతికవేలు విరాళం ఇవ్వడం ఆయన గొప్ప ఆధ్యాత్మిక సేవా గుణానికి నిదర్శనం అన్నారు. అటువంటి వ్యక్తి మన గ్రామంలో పుట్టడం మన అదృష్టం అన్నారు. సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండడమే కాకుండా, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆశా భావం వ్యక్తం చేశారు. అనంతరం సంపర సుధాకర్ శ్రీ వినాయక వర్మను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ మాట్లాడుతూ వ్యక్తిగత అవసరాలకు కాకుండా, హిందూ దేవాలయాల అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. పుట్టిన గ్రామంలో ఉన్న దేవాలయాల అభివృద్ధికి నా వంతు సహకరించడం నా అదృష్టం గా భావిస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యులు,గౌరీ సంక్షేమ సంఘం నాయకులు,అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## శీతాకాలంలో శ్వాసకోశ వ్యాధులు అధికం- జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ రాఘవేంద్రరావు సూచన

**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్ 7:**శీతల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ముఖ్యంగా వృద్ధులకు శ్వాసకోశ సంబంధిత వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ మాజీ డైరెక్టర్ డాక్టర్ ఎం. రాఘవేంద్రరావు తెలిపారు. కాకినాడ బోటు క్లబ్ ఉద్యానవనంలో జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమావేశానికి అధ్యక్షత వహించిన సంస్థ అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణ రాజు.ఈ సందర్భంగా డాక్టర్ రాఘవేంద్రరావు మాట్లాడుతూ శీతాకాలంలో ఉష్ణోగ్రతలు పడిపోవడంతో జలుబు, దగ్గు, కీళ్ల నొప్పులు, చర్మం పొడిబారడం వంటి సమస్యలు సాధారణంగా ఎదురవుతాయని చెప్పారు. మందంగా ఉండే దుస్తులు ధరించడం, పౌష్టికాహారం తీసుకోవడం, వేడి ఆహార పదార్థాలను వినియో గించడం, గోరువెచ్చని నీటితో స్నానం చేయడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలన్నారు. రోగ నిరోధక శక్తిని పెంచడానికి అలవాటు చేయాల్సిన ఆహార పదార్థాలు తీసుకోవాలని, సూర్యరశ్మిలో నడక శరీరానికి మేలు చేస్తుందని సూచించారు.అదేవిధంగా శీతాకాలంలో స్క్రబ్ టైఫస్ అనే నల్లిని పోలిన కీటక ప్రబలత అధికమైందని, ఇది రాత్రి వేళలలో ఎక్కువగా కుడుతుందని చెప్పారు. ఈ కీటకం కుట్టిన చోట నల్లటి మచ్చ, దద్దుర్లు ఏర్పడతాయని, రెండు రోజుల్లోనే తీవ్రమైన జ్వరం, కండరాల నొప్పులు, కళ్ళు పసుపు రంగులోకి మారడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. ఇటువంటి లక్షణాలు గమనించిన వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. వ్యాధి నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అత్యంత అవసరమని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి అడబాల రత్న ప్రసాద్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## రోడ్డు నిర్మాణం పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి.

* కోటి 80 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన ఎంపీపీ తోట రవి.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 7:** రోడ్డు నిర్మాణపు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను, కాంట్రాక్టర్ను ఆదేశించారు.

కిర్లంపూడి మండలం వీరవరం గ్రామం నుండి భూపాలపట్నం గ్రామం వరకు నూతనంగా కోటి 80 లక్షలతో రూపాయలతో నిర్మిస్తున్న బిటి రోడ్డును ఎంపీపీ తోట రవి, వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, భూపాలపట్నం గ్రామ సర్పంచ్ వీరం రెడ్డి కాశీబాబు ప్రారంభించారు. జగ్గంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే, జ్యోతుల నెహ్రూ ,కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఈ రోడ్డు నిర్మాణం చేపట్టారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా ఈ రోడ్డు నిర్మాణ పనులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నానన్నారు.ఎన్నో సంవత్సరాలనుండి భూపాలపట్నం వెళ్లే రోడ్డు ఎంతో అద్వానంగా తయారవ్వడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందిని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.దీంతో ఈ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వీరవరం గ్రామ ఉప సర్పంచ్ తోట నారాయణరావు, టిడిపి గ్రామ ప్రెసిడెంట్ గొల్లపల్లి సూరిబాబు, జనసేన పార్టీ నాయకులు, ఏఎంసీ డైరెక్టర్ పిడుగు జయబాబు, పులి రంగ, తోట జగన్నాధ రావు , లింగంపర్తిరాజా , సుంకర రాజా, టిడిపి నాయకులు కుక్కల శ్రీను,పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సముద్రతీర పరిశుభ్రతలో ఆదిత్య డిగ్రీ కళాశాల

* ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవా స్ఫూర్తి




**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 7:**స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఆదివారం 'స్వచ్ఛ సముద్రతీర పరిశుభ్రత' కార్యక్రమాన్ని ఎన్టీఆర్ బీచ్‌లో నిర్వహించారు. ఈ విషయాన్ని ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.సేవా కార్యక్రమాల భాగంగా ఈ కార్యక్రమంలో 60 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బృందాలుగా పాల్గొన్నారు. సముద్ర జలచరాలకు హాని కలిగించే ప్లాస్టిక్ స్పూన్లు, వలముక్కలు, గాజు సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలను వాలంటీర్లు శ్రమతో సేకరించారు.ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరాన్ని, ఆవరణ వ్యవస్థను సంరక్షించుకోవాల్సిన ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతలో తమ వంతు పాత్ర పోషించాలని, ప్రజల్లో కూడా దీనిపై అవగాహన పెంచాల్సిన బాధ్యత విద్యార్థులదేనని సూచించారు. పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి. తేజేశ్వరరావు, డి. అశ్విని, వాలంటీర్లు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రావాణాపై గట్టి నిఘా

ఎస్.ఐ.కె.శారద సతీష్



**ఏలూరు డిసెంబర్ 7 పెన్‌పవర్ :** గంజాయి మనిషిని ఊహాలోకంలో ఉంచే విషవలయమని,దాని మత్తులోకి జారుకున్నవారి జీవితాలు సర్వనాశనమేనని,ఏలూరు జిల్లా దెందులూరు నియోజక వర్గం పెదపాడు సబ్ఇనస్పెక్టర్ కె.శారదసతీష్ అన్నారు.పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెదపాడు మండలంలో గంజాయి రవాణా,సాగు, అమ్మకాలు,వాడకం పై నిఘా పెట్టామన్నారు.సరిహద్దు రాష్ట్రాల నుండి వాహనాలలో ద్వారా గంజాయి అక్రమంగా రాష్ట్రంలోకి ప్రవేశించకుండా కలపర్రు టోల్‌గేటు వద్ద తరచూ వాహనాలను తనిఖీ చేస్తున్నామన్నారు.ముఖ్యంగా యువత ఇటు వంటి మత్తు పదార్దాలకు దూరంగా ఉండాలన్నారు.మండల పరిధిలో డే బీట్‌లు వేసుకుని,అడాప్టెడ్ సిబ్బందితో స్దానిక యువకులపైఫోకస్‌పెట్టడం జరిగిందన్నారు.కలపర్రు టోల్‌గేట్ వద్ద రవాణా అవుతున్న63 కేజీల గంజాయిని స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు.

## ప్రమాదకంరంగా విద్యుత్ నియంత్రికలు

* పునరుద్ధరించాలని అన్నదాతల విన్నపం



**ఏలూరు డిసెంబర్ 7 పెన్ పవర్ :** పెదపాడు మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ నియంత్రికలు వాలిపోయి,విద్యుత్ స్దంభాలు ఒరిగిపోయి ప్రమాదాలకు నిలయాలుగా మారాయి.ఏలూరు నుండివీరమ్మకుంటమీదుగా పెదపాడు వెళ్లే రహదారివీరమ్మకుంట, రామచంద్రాపురం మార్గం మధ్యలో రోడ్ ప్రక్కన విద్యుత్ నియంత్రిక ప్రమాదకరంగా మారింది. రోడ్ ప్రక్కనే ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్ వ్యవసాయ మోటార్లకు,పలు గ్రామాలకు విధ్యుత్ సరఫరా చేస్తుది.నియంత్రిక స్దంభం ఒక ప్రక్కకు వాలిపోవడంతో ఏ క్షణాన పడిపోతుందోనని ప్రయాణీకులు,రైతులు భమాందోళనకు గురవుతున్నారు.ఈ ట్రాన్స్‌ఫార్మర్ కూలేందుకు సిద్దంగా ఉంది.నియంత్రిక కూలితే పెను ప్రమాదం జరిగే అశకాశంఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సంభందిత అధికారులు స్పందించి విద్యుత్ స్దంబాలు,నియంత్రికలను సరిచేయాలని కోరుతున్నారు.

## మధురపూడి శ్రీ కనక దుర్గమ్మతల్లి జాతర మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కంబాల..

* జాతర మహెూత్సవాలకు 10,116 రూపాయలు విరాళం..



**కోరుకొండ, పెన్ పవర్,డిసెంబర్ 07:** కోరుకొండ మండలం మదురుపూడి గ్రామంలోని ఆదివారం ప్రారంభమైన శ్రీ కనక దుర్గమ్మవారి 36వ జాతర మహెూత్సవాల్లో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలిత కమిటీ సభ్యులు, గ్రామస్తులు, గజా మాలతో సత్కరించారు. మహిళలు హరతులు పట్టి, ఘన స్వాగతం పలికారు. అలయంలో అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ జాతర మహెూత్సవాలకు కంబాల శ్రీనివాసరావు 10,116 రూపాయలు విరాళం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సాంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాలన్నారు. ప్రతి ఆలయాల వద్ద కూడా పూజలు, ఉత్సవాలు, అన్నసమారాధన కార్యక్రమాలు ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆలయాల అభివృద్ధికి నిరంతరం విరాళాలు ఇస్తూనే ఉంటానన్నారు. మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ స్ఫూర్తితో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. పేదల అభివృద్ధికి ముందు, ముందు అనే కార్యక్రమాలు నిర్వహిస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు, నాగ రమేష్, వీరాంజలి, కర్రి మణికంఠ, బత్తిన వీరాంజనేయులు, జాజుల నరసింహ మూర్తి, చింతల కన్నారావు, పలకం శెట్టి శ్రీను, దోసపాటి సుబ్బారావు, మండే గౌతమ్, తిరుమల నాదుని సాయి ప్రసాద్, బత్తిన సురేష్ కుమార్, తిరుమల నాదుని వెంకటేశ్వరరావు, బత్తిన త్రిమూర్తులు, ఏసురాజు, సూర్యప్రకాశ్, సాయి ప్రకాశ్ దోసపాటి నాని, అన్నవరం గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

* జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 7:**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీ జీ ఆర్ ఎస్) కార్యక్రమం డిసెంబర్ 8న యథావిధిగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లావాసులు సద్వినియోగం చేసుకోవాలని, తమ ఫిర్యాదుల పురోగతి తెలుసుకోవడానికి 1100 కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు.డిసెంబర్ 8 సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కాకినాడ కలెక్టరేట్‌లోని వివేకానంద హాలులో జిల్లా స్థాయి పీ జీ ఆర్ ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించ నున్నారు. కార్యక్రమానికి హాజరుకాలేని వారు తమ అర్జీలను %ఎవవనెశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తమ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం పొందాలని కలెక్టర్ షణ్మోహన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు హాజరు కానున్నారని తెలిపారు.ద

## గాలాయిగూడెం గ్రామ ప్రజలకు తీరనున్న తాగునీటి వెతలు



**ఏలూరు డిసెంబర్ 7పెన్‌పవర్ :** దెందులూరు మండలం గాలాయిగూడెం గ్రామ పంచాయితీ శివారు నాగులదేవుపాడులో గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ జలజీవన్ మిషన్ నిధలు రూ.29,20 లక్షల వ్యయంతో రక్షిత మంచినీటి సరఫరా ట్యాంకును కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత నిర్మించడం జరిగింది.పనులు దాదాపు ముగింపు దశకు చేరుకున్నాయి.ఈ ఏడాది మే 31నపంచాయితీ రాజ్ శాఖామాత్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ నిధులు మంజూరు చేశారు.నిర్మాణపనులకు ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్, దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్ శంఖుస్దాపన చేశారు.ఈ నిర్మాణం పూర్తయితే గాలాయిగూడెం పరిసర ప్రాంత ప్రజలకు తాగునీరు అందుబాటులో వస్తుంది.

# జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపిక...

**అమలాపురంరూరల్, పెన్ పవర్, డిసెంబర్07:** అమలాపురం శ్రీస్వామి వివేకానంద యోగా ఆశ్రమంలో ఆదివారం
మోటూరి బైరవస్వామి ఫౌండేషన్ ఆధ్వర్యంలో యోగా గురువు ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ఎంపికలు,
యోగా పోటీలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లా నుంచి విద్యార్థులు పాల్గొన్నారు.ఈ పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారిని ఎంపిక చేశారు.యోగా గురువు
రాష్ట్రపతి అవార్డు గ్రహీత,నేషనల్ యోగా జడ్జి మోటూరి. భైరవస్వామి మాట్లాడుతూ
ఉమ్మడి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు త్వరలో పంజాబ్ లో జరిగే
నేషనల్ యోగా పోటీలకు ఎంపిక చేశామన్నారు.అదే విధంగా ద్వితీయ,తృతీయ స్థానాలు సాధించిన వారిని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా
రాజమండ్రిలో ఈ నెల 28వ తేదీన జరిగే జిల్లా పోటీలకు ఎంపిక చేసినట్టు బైరవస్వామితెలిపారు.
యోగా గురువు,ఫిజియోథెరపీ వైద్యుడు యోగా శ్రీనివాస్ మాట్లాడుతూ



చిన్న చిన్నతనం నుంచి యోగా చేయడం వల్ల ఒత్తిడిని అధిగమించి చదువు మీద ఏకాగ్రత పెంచుకోవచ్చునన్నారు...

## మండలాల వారీగా గ్రామ, వార్డు సచివాలయాల సేవల పై సమగ్ర పర్యవేక్షణ

* కలెక్టరేట్ లో ఒక రోజు శిక్షణా కార్యక్రమం : పి వీణా దేవి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 7**
మండలాల వారీగా గ్రామ, వార్డు సచివాలయాల సేవల పై సమగ్ర పర్యవేక్షణ
జిల్లా జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి, డి డి ఓ పి. వీణా దేవి అన్నారు. జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జి ఎస్ డబ్ల్యూ ఎస్ వ్యవస్థలో అందిస్తున్న పౌర సేవలపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈ శిక్షణ లో గ్రామ, వార్డు సచివాలయాల ప్రజలకు చేరవలసిన సేవల అమలుపై ప్రాథమిక అంశాలను విపులంగా తెలియజేశారు. డివిజన్ పరిధిలో కొవ్వూరు, లాలా చెరువు లలో డివిజన్ స్థాయి కార్యాలయాలు ప్రారంభించామన్నారు. విధులు, బాధ్యతలపై సిబ్బంది పారదర్శకత, సమర్థత లక్ష్యంగా పనిచేయాలని వీణా దేవి తెలిపారు.జిల్లా వ్యాప్తంగా జి ఎస్ డబ్ల్యూ ఎస్ కార్యకలాపాల పర్యవేక్షణ కోసం రూపొందించిన డాష్‌బోర్డులు, ఆన్‌లైన్ సమీక్షా పద్ధతులపై కొండలరావు శిక్షణ ఇచ్చారు. ప్రజల అర్జీల పరిష్కారం కోసం తీసుకోవలసిన చర్యలపై మార్గదర్శకాలు వివరించారు. జిల్లాలో 21 మండలాల్లో 512 సచివాలయాలు కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయనీ. 4,067 మంది సిబ్బంది ప్రజా సేవలలో భాగస్వామ్యమవుతున్నారు. జిల్లాలో 6,54,119 కుటుంబాలు, మొత్తం 18,32,965 మంది జనాభాకు సేవలందించేందుకు రూపొందించిన ఆన్‌లైన్ వ్యవస్థలపై సమీక్షించారు. సచివాలయాల పనితీరు, ఉద్యోగులు, గృహాల వివరాల నివేదికలు, సచివాలయాల క్లస్టర్ , హార్డ్‌వేర్ పంపిణీ ,వినియోగం ,మరణ నమోదు ఆడిట్, భద్రత ఆధారిత సర్టిఫికెట్లు, ఈ కె వై సి , బయోమెట్రిక్ అప్డేట్, వాహన్ ఆధార్ సీడింగ్, "తల్లికి వందనం" ,ఆటో సేవలో చెల్లింపులు, వైఫల్య నివేదికలు, కౌశలం డేటా, వాట్సాప్ డోర్ టు డోర్ ప్రచారం, పాఠశాల తనిఖీ నివేదికలు, ఏపీ సేవా చెల్లింపులు,



సిబ్బంది హాజరు వంటి అంశాలను మండలాల వారీగా సేవల పురోగతి పై సమీక్ష నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో జి ఎస్ డబ్ల్యూ ఎస్ ఇంచార్జి జిల్లా అధికారి పి. వీణాదేవి, కార్యాలయ సూపరింటెండెంట్ చిరంజీవి, జిల్లా కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, సహాయ కోఆర్డినేటర్ బాలకృష్ణ, ఏపీ ఆన్‌లైన్ జిల్లా కోఆర్డినేటర్ కొండలరావు, డివిజన్%-%మండల జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారులు, ఫంక్షనల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# సివిల్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ



**స్క్రీనింగ్ పరీక్ష కు 126 మంది హాజరు**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 7:**సివిల్స్ కోచింగ్ కోసం అభ్యర్థుల ఎంపికకు రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం ఏడు కేంద్రాల్లో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్లు రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్ కృష్ణ నాయక్ తెలియ చేశారు. రాజమహేంద్రవరంలో బీసీ స్టడీ సర్కిల్‌లో స్క్రీనింగ్ పరీక్ష విజయవంతంగా నిర్వహించినట్లు బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ బి శశాంక తెలియ చేశారు.
ఆదివారం ఆర్‌డీవో ఆర్.కృష్ణ నాయక్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి ప్రశ్నాపత్రాల సీల్ విప్పి స్క్రీనింగ్ పరీక్ష ను ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సివిల్స్ పరీక్షలకు సిద్ధం కావాలనుకునే అభ్యర్థులకు ప్రతిభ ఆధారంగా ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. రిజర్వేషన్ నిష్పత్తి మేరకు ౦ బీసీ 66, ఎస్సీ 20, ఎస్టీ 14 శాతం వాటాగా ఎంపిక ఉంటుందని వివరించారు. ఎంపికైన వారికి నందమూరి తారక రామారావు జిల్లా, విజయవాడ గొల్లపూడి బీసీ భవన్‌లో ఉచిత శిక్షణ కల్పిస్తామని చెప్పారు. మొత్తం 143 మంది దరఖాస్తు చేసుకోగా, అందులో 126 మంది హాజరయినట్లు వెల్లడించారు. బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు ,జిల్లా బీసీ సంక్షేమ అధికారి కుమారి బి.శశాంక మాట్లాడుతూ ఉత్తమ బోధన , వసతి, భోజనం, అధ్యాయన సామగ్రితో కలిపి పూర్తి స్థాయిలో సివిల్ సర్వీస్ పోటీ పరీక్షలకు సిద్ధం చెయ్యడం కోసం ప్రభుత్వం విజయవాడ కేంద్రం గా ఉచిత కోచింగ్ అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.టి.డబ్ల్యూ.వో కె.ఎన్.జ్యోతి, ఏ.బీసీడబ్ల్యూ.వోలు ముత్యాల సుబ్బారావు, టి.వి.ప్రసాద్, పి.రామకృష్ణ, కె.ఎన్.దొర,టి.వెంకటేశ్వర్లు,ఏ.ఎస్.డబ్ల్యూ.వో పి.వి.ఎన్.సత్యనారాయణ, హెచ్.డబ్ల్యూ.వోలు పాల్గొన్నారు.

## ఫిట్ ఇండియా... లో జిల్లా ఎస్పీరాహుల్ మీనా



**అమలాపురం రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 07:** జిల్లా ఎస్పీ రాహుల్ మీనా యొక్క ఆదేశాల మేరకు,జిల్లా పోలీస్ సిబ్బందిలో శారీరక,మానసిక ఉల్లాసాన్ని పెంపొందించే లక్ష్యంతో ఆదివారం అమలాపురం డీఏఆర్ ఆఫీస్ ప్రాంగణం (ఏఆర్ గ్రౌండ్స్)లో 'ఫిట్ ఇండియా' (%ఖీఱ్ ×అఎఖు%) కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు.
కార్యక్రమ విశేషాలు:
లక్ష్యం: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఫిట్ ఇండియా' స్ఫూర్తితో, విధి నిర్వహణలో నిరంతరం బిజీగా ఉండే పోలీస్ సిబ్బంది ఆరోగ్యంపై దృష్టి సారించడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.
ప్రధాన యాక్టివిటీస్: ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉల్లాసంగా, ఉత్సాహంగా యోగ మరియు జుంబా డ్యాన్స్ వంటి యాక్టివిటీస్‌లో చురుకుగా పాల్గొన్నారు.
ముఖ్య సందేశం: 'ఫిట్నెస్ మా జీవన విధానం' అనే నినాదంతో, విధి నిర్వహణలో ఎంత బిజీగా ఉన్నా, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మన ప్రథమ బాధ్యత అనే ముఖ్య సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా సిబ్బందికి తెలియజేశారు.
కార్యక్రమాన్ని ఆర్.ఐ బ్రహ్మానందం, కోటేశ్వరరావు దగ్గర ఉండిపర్యవేక్షించి,విజయవంతంగా నిర్వహించారు.జిల్లా పోలీస్ సిబ్బంది సంపూర్ణ ఆరోగ్యంతో విధి నిర్వహణలో మరింత సమర్థవంతంగా పనిచేయాలనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

## యాళ్ళ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్. కె.ఆర్ మహిళా హాస్టల్ లో ఉచిత వైద్య శిబిరం

* ట్రస్ట్ తరపున మరిన్ని సేవలు
* డా. యాళ్ళ ప్రదీప్ సుకుమార్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ డిసెంబర్ 7 :** యాళ్ళ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, హితకారిణి సమాజం నిర్వహిస్తున్న ఎస్.కె.ఆర్ మహిళా హాస్టల్‌లో ఆదివారం ఉచిత రక్తపరీక్షలతో కూడిన వైద్య శిబిరాన్ని రాజమహేంద్రవరం నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళా సాధికారతకు బలం విద్యేనని, విద్య ద్వారా మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. హాస్టల్ లో నివసిస్తున్న యువతులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తపరీక్షలు చేయించుకోవడం, అనేక ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి నివారించవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. వైద్య శిబిరం ద్వారా రక్తపరీక్షలను నిర్వహించిన యాళ్ళ చారిటబుల్ ట్రస్ట్ ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా హితకారిణి సమాజం చైర్మన్ డా. యాళ్ళ ప్రదీప్ సుకుమార్ మాట్లాడుతూ, ఇటీవల ఇద్దరు విద్యార్థినులు అస్వస్థతతో తనను సంప్రదించగా, వారి రక్తపరీక్షల్లో హిమోగ్లోబిన్ శాతం చాలా తక్కువగా గుర్తించడంతో, మిగతా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి కూడా తెలుసుకోవటం అత్యవసరమని భావించామని తెలిపారు. తన కుటుంబ సభ్యుల సహకారంతో యాళ్ళ చారిటబుల్ ట్రస్ట్ తరఫున హాస్టల్‌లో నివసిస్తున్న సుమారు 250 మంది విద్యార్థినులకు రూ.30,000 విలువ చేసే రక్తపరీక్షలను ఉచితంగా నిర్వహించామన్నారు. భవిష్యత్తులో నగరంలోని అన్ని మహిళా కళాశాలల్లో ఆరోగ్య పరీక్షా నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం హాస్టల్ విద్యార్థినుల అత్యవసర పరిస్థితులలో ఉపయోగపడే సుమారు రూ.6,000 విలువ చేసే ఎమర్జెన్సీ మెడికల్ కిట్‌ను హాస్టల్ వార్డెన్ ఎం. విశాలాక్షికి ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో యాళ్ళ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, హితకారిణి సమాజం ట్రస్ట్ బోర్డు సభ్యులు ఆదిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ, బండారు శ్రీనివాసరావు, మేడపాటి సాయి భాగ్యలక్ష్మి, కుచ్చెర్లపాటి లలితారాణి, చెరుకుమిల్లి అనంత సత్య నాగవల్లి, కొడమళ్ళ శ్రీనివాసరావు, తణుకు శేషు కుమారి మరియు కిలారి వెంకట నాగలక్ష్మి, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మధురపూడి అమ్మవారి జాతరలో ఎమ్మెల్యే బత్తుల..



**కోరుకొండ, పెన్ పవర్, డిసెంబర్ 7:**
కోరుకొండ మండలం మధురపూడి శ్రీ కనకదుర్గమ్మ వారి 36వ జాతర మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించరు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బలరామకృష్ణ కు చిరు సత్కారం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడపా శ్రీనివాస్, అడ్డాల శ్రీను, ఆకుల బుజ్జి, ముక్కా రాంబాబు,యర్రంశెట్టి పొలారావు, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశం ప్రపంచానికి తలమానికం-ఎమ్మెల్సీ సోము వీర్రాజు




**గోపాలపురం,పెన్ పవర్ డిసెంబర్ 7 :**ప్రపంచంలోనే గొప్ప ఆధ్యాత్మిక దేశం భారత్ అని ఎమ్మెల్సీ సోము వీర్రాజు కొనియాడారు.ఇస్కాన్ భగవద్గీత పాఠశాల లెర్న్ గీత లీవ్ గీత కో-ఆర్డినేటర్ వెలగ కళ్యాణి ప్రసాద్ ఆధ్వర్యంలో గీతా జయంతి మహా మహోత్సవాన్ని పురస్కరించుకొని భగవద్గీత పై శ్లోక పఠన,క్విజ్ పోటీలు నిర్వహించారు.విజేతలకు బహుమతుల ప్రధాన కార్యక్రమం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ఆదివారం సాయంత్రం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సోము వీర్రాజు మాట్లాడుతూ ఎంతో ప్రాచీనమైన చరిత్ర కలిగిన ఏకైక దేశం భారత్ అని పొగిడారు.మనమంతా భారతదేశంలో పుట్టడం పూర్వజన్మ సుకృతంగా అభివర్ణించారు.ఈ దేశంలో పుట్టిన ఎంతో మంది మేధావులు దేశ విదేశాలలో గొప్ప ఉన్నతమైన స్థితిలో ఉన్నారంటే దానికి ప్రధాన కారణం భరత గడ్డమీద జన్మించడమే అన్నారు.భగవద్గీతకు,వేదాలు వంటి పవిత్ర ఆధ్యాత్మిక గ్రంథాలకు నిలయం మన దేశమని భగవద్గీత మానవుని దయానందిక జీవితానికి సంబంధించిన సత్యాలను విసదీకరిస్తుందన్నారు.ప్రపంచంలోని కొన్ని దేశాలు భారత్ పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నా ప్రధాని మోదీ శాంతియుతంగా ఉండడానికి ప్రధాన కారణం భగవద్గీతలోని కొన్ని నిజ సత్యాలను గ్రహించి వాటి ఆధారంగా పాలన సాగించడమే అన్నారు.ఎంతోమంది మహానుభావులు భగవద్గీతను చదివి అందులోని సారాన్ని గ్రహించి ప్రపంచ దేశాలకు వెళ్లి తాము గడిచిన అద్భుత జ్ఞానాన్ని ఆ దేశ వాసులకు తెలియజేసి వారిలో ఆధ్యాత్మిక భావాన్ని కలగ చేస్తున్నారంటే దానికి ప్రధాన కారణం భగవద్గీత గొప్పతనం అన్నారు.భరతమాత ముద్దుబిడ్డలైన అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ బాలగంగాధర్ తిలక్ గాంధీజీ పొట్టి శ్రీరాములు ఝాన్సీ లక్ష్మీబాయి మహోన్నతమైన వ్యక్తులు భగవద్గీతను నిత్యం పారాయణం చేసిన వారే అన్నారు. భగవద్గీతను అభ్యసించడం కారణంగానే వారు గొప్ప వ్యక్తులుగా పేరు ప్రఖ్యాతలు గాంచరన్నారు.మారుమూల వాదాలకుంట గ్రామానికి చెందిన కళ్యాణి ప్రసాద్ దంపతులు ఇస్కాన్ ఆధ్వర్యంలో ఇటువంటి ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు.తాము ఇంట్లోనే ఉంటూ భజనలు చేస్తూ సంకీర్తనలు పాడుతూ ఉండటమే కాకుండా బయట ప్రపంచానికి భగవద్గీత యొక్క గొప్పతనాన్ని శ్రీకృష్ణ భగవానుడు తెలియజేసిన సత్యాన్ని ప్రజలకు వివరించి వారిని చైతన్యవంతులు చేయడం అభినందనీయం అన్నారు.బీజేపీ జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ మానవ మనుగడకు ఆధారం భగవద్గీత అని అన్నారు.భగవద్గీత నిత్యం పారాయణం చేయడం వలన ఎన్నో జన్మల పుణ్యం లభిస్తుందన్నారు.మానవ జన్మ సార్థకం కావాలంటే నిత్యం పారాయణం చేయాలన్నారు.అనంతరం నిర్వాహకులు కళ్యాణి ప్రసాద్ మాట్లాడుతూ పూజ్య గురువులు లీలా పురుషోత్తమ ప్రభుజి వంటి మహోన్నతమైన వ్యక్తుల ఆశీస్సులతో తాము గ్రామ గ్రామాల్లో అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.భగవద్గీత పోటీలకు సంబంధించి కొయ్యలగూడెం దేవరపల్లి తాళ్లపూడి కొవ్వూరు తదితర మండలాలు పర్యటించి వివిధ విద్యా సంస్థలలోని విద్యార్థులను చైతన్య పరిచామన్నారు.కార్యక్రమంలో భాగంగా విజేతలకు,పోటీల్లో పాల్గొన్నవారికి అతిథి సోము వీర్రాజు చేతుల మీదుగా నగదు,ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వరరావు నాయకులు పెనుమత్స రంగరాజు,ఇల్లూరి పెంటల రాజు,గెల్లా శ్రీనుబాబు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు,ఉపాధ్యాయులు,గ్రామస్తులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈతకోటలో డిసెంబర్ 28న బీసీ చైతన్య వేదిక భారీ బహిరంగ సభ



**రావులపాలెం పెన్ పవర్ డిసెంబర్ 7:**రావులపాలెం శివారు ఈతకోట వద్ద డిసెంబర్ 28న మధ్యాహ్నం 2 గంటలకు బీసీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ జరుగుతుంది. బీసీ మేధావులు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళా ప్రతినిధులతో కలిసి అన్ని వర్గాల బీసీలకు ప్రత్యేక ఆహ్వానం అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.బీసీ చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు వీరవెల్లి శ్రీనివాస్ పాల్గొననున్న ఈ సభకు రాష్ట్రవ్యాప్తంగా పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు. బీసీ సంఘాలకు చెందిన 139 కులాల నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి బీసీల ఐక్యత, బలాన్ని చాటాలని నిర్వాహకులు కోరారు.బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలు, జనాభా నిష్పత్తి ఆధారంగా శాసనసభల్లో హక్కుల సాధన, బీసీ రక్షణ చట్టం అమలు వంటి ముఖ్య డిమాండ్లను అన్ని పార్టీలకు వినిపించే వేదికగానే ఈ మహాగర్జన సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.కోనసీమ జిల్లా బీసీ చైతన్య వేదిక నేతలు మట్టపర్తి సూర్యచంద్రరావు, మట్టపర్తి చంద్రశేఖర్, అడ్వొకేట్ బొంతు గౌరీశంకర్, దూనబోయిన పల్లంరాజు, అరటి కట్ల త్యాగరాజాచార్యులు, రాయుడు లక్ష్మణరావు తదితరులు బీసీలు ఐక్యంగా పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బిజెపి అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి-ఎమ్మెల్సీ వీర్రాజు



**గోపాలపురం,పెన్ పవర్ డిసెంబర్ 7 :**భారత జనతా పార్టీ అభివృద్ధికి నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్సీ సోము వీర్రాజు సూచించారు.బిజెపి మండల పార్టీ సమావేశం అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు.మండలంలోని వెదుళ్ళకుంట గ్రామంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు,బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు పిక్కి నాగేంద్ర హాజరయ్యారు.ఈ సందర్భంగా వీర్రాజు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ ఎంతో ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారన్నారు.పలు అభివృద్ధి,సంక్షేమ పథకాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు.వాటిని ప్రజల్లోకి తీసుకు వెళ్ళవలసిన బాధ్యత నాయకులు కార్యకర్తలపై ఉందన్నారు.భారతీయ జనతా పార్టీ అంటే భారతీయులను ఉద్ధరించేదన్నారు.ఈనాడు దేశ విదేశాల్లో ప్రధాని మోదీకి జేజేలు కొడుతున్నారంటే ఆయనకు పాలనపై ఉన్న పట్టు దేశ అభివృద్ధి కోసం ఆయన నిరంతరం శ్రమించడమే కారణంగా అభివర్ణించారు.మోదీ ప్రభంజనం కొనసాగుతున్నదని రాబోయే ఎన్నికల్లో సైతం విజయం మాదే అని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం జిల్లా అధ్యక్షులు నాగేంద్ర మాట్లాడుతూ నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా వ్యవహరిస్తూ మారుమూల పల్లెల నుండి పట్టణాల వరకు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారిని చైతన్యవంతులు చేయాలన్నారు.కార్యక్రమం అనంతరం వెదుళ్ళకుంట గ్రామానికి చెందిన బొడ్డు వీరరాఘవులు పితృమూర్తి ఇటీవల మృతి చెందారు.అయితే బిజెపి నాయకులు ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చరు.మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గం బిజెపి ప్రముఖులు పెనుమత్స రంగరాజు,ఇల్లూరి పెంటల రాజు,గెల్లా శ్రీను బాబు తదితరులు ఉన్నారు.

# గోపాలపురంలో ఘనంగా కుంతీదేవి ఉత్సవాలు



**గోపాలపురం,పెన్ పవర్ డిసెంబర్ 7 :**మండల ప్రధాన కేంద్రమైన గోపాలపురంలోని పెద్దగూడెంలో శ్రీ కుంతిదేవి అమ్మవారి వార్షిక మహోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిసాయి. ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి గ్రామ పురవీధుల్లో ఊరేగించారు.ఉత్సవాలను పురస్కరించుకుని గరగ నృత్యాలు,విచిత్ర వేషధారణలు,డప్పు వాయిద్యాలు వంటివి నిర్వాహకులు ఏర్పాటు చేశారు.సమాజంలోని కేవలం మాల కులస్తులు మాత్రమే కుంతీదేవి ఉత్సవాలను పూర్వకాలం నుండి సాంప్రదాయబద్ధంగా జరుపుకుంటూ ఉంటారు.దీనికి సంబంధించి పూర్వికులు ఒక పురాణ గాధను చెబుతూ ఉంటారు.కురుక్షేత్ర సంగ్రామం అనంతరం పాండవుల తల్లి పాండురాజు భార్య అయిన కుంతీదేవిని సమాజంలోని అష్టాది వర్ణముల వారు చేరదీయలేదు.దీంతో మానసిక వేదనకు గురైన కుంతీదేవి మాలల ఇండ్లకు చేరిందని చెబుతారు.తమ ఇంటికి వచ్చిన కుంతీదేవిని ఆ కులస్తులు ఆడబిడ్డగా భావించి చేరదీసారనేది గ్రామాల్లోని ప్రజల అభిప్రాయం.అత్తవారి ఇంటి దగ్గర ఉండే అమ్మవారిని ఉత్సవాల సందర్భంగా పుట్టింటి వారింటికి తీసుకురావడం ఆనవాయితీ.కాలనీ మధ్యలో అమ్మవారికి తాత్కాలికంగా నివాసయోగ్యం ఉండే పూరి గుడిసె ఏర్పాటు చేస్తారు.అక్కడ చిన్న గుంట తవ్వి దానిపై అమ్మవారిగా భావించిన కొత్త కుండను పెట్టి పసుపు రాసి కుంకుమ బొట్లు పెడతారు.దానిపై కొత్త చేటను బోర్లిస్తారు.ప్రతినిత్యం ఉదయం సాయంత్రం సమయంలో ఆవు పేడతో పరిసరాలను అలికి ముగ్గులు పెట్టి ధూప దీప నైవేద్యాలు సమర్పించి దాని చుట్టూ ప్రదక్షిణలు చేసి జానపద గీతాలు ఆలపిస్తారు.ఈ తరహాలో సుమారు నెలరోజులు పూజలు చేస్తారు.అనంతరం ఒక శుభ ముహూర్తంన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ధూప దీప నైవేద్యాలు సమర్పించి ఒక కొత్త బుట్టలో కుంతీదేవి అమ్మవారి మట్టితో తయారు చేసిన ఉత్సవ విగ్రహాన్ని నందీశ్వరుడు ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలో ఊరేగిస్తారు.మేళ తాళాలు,మంగళ వాయిద్యాలు,విచిత్ర వేషధారణలు బాణాసంచా కాల్పుల నడుమ అమ్మ వారి ఊరేగింపు అంగరంగ వైభవంగా జరుగుతుంది.అనంతరం అమ్మవారిని గ్రామంలోని ఊర చెరువులో నిమజ్జనం చేయడంతో పండుగ పూర్తయినట్లు అవుతుంది.

# నేడు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**వై రామవరం, పెన్ పవర్, డిసెంబర్7:** వై.రామవరం ఎంపీడీవో ఆఫీసులో సోమవారం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడునని ఎంపీడీఓ కె. బాపన్న దొర తెలిపారు. రాజమండ్రి జిఎస్ఎల్ హాస్పిటల్ సహకారంతో ఉచితంగా జనరల్ మరియు కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి నారా భువనేశ్వరి ముఖ్య అతిథి అని తెలిపారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు దిశ నిర్దేశం చేస్తూ సమాజ అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రముఖ సేవా భావి నారా భువనేశ్వరి ఈ ప్రత్యేక వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని తెలిపారు.




# చిల్లంగిలో ఘనంగా శ్రీ గౌరీ పరమేశ్వరుల జాతర మహోత్సవ వేడుకలు.



-ముఖ్యఅతిథిగా పాల్గొన్న సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ.

**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 7:**కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో శ్రీ గౌరీ పరమేశ్వరుల జాతర మహోత్సవ వేడుకలు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు.చిల్లంగి గౌరీ పరమేశ్వరుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ప్రముఖ పారిశ్రామికవేత్త,గొప్ప ఆధ్యాత్మికపరుడు సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ ముఖ్య అతిథిగా పాల్గొని కొబ్బరికాయ కొట్టి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంపర సుధాకర్ శ్రీ వినాయక వర్మ మాట్లాడుతూ గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలను ప్రతి యేటా ఘనంగా నిర్వహించడంపట్ల కమిటీ సభ్యులను ఆయన అభినందించారు.గౌరీ పరమేశ్వరుల ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైనా ఉండాలని ఆయన ప్రార్థించారు. ఈ సందర్భంగా ముందుగా చింతల తోటలో ఉన్న కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌరీ పరమేశ్వరుల ఉత్సవ వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గ్రామాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. అదేవిధంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కిర్లంపూడి, జగపతినగరం, గెద్దనాపల్లి, పెద్దనాపల్లి, వేలంక, సింహాద్రిపురం తదితర గ్రామాల నుండి భారీ స్థాయిలో ప్రజలు తరలివచ్చి కార్యక్రమాలను తిలకించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యార్థులు అభినయ శ్రీ ను ఆదర్శంగా తీసుకోవాలి-బేతాళ వీరస్వామి




**గోపాలపురం,పెన్ పవర్ డిసెంబర్ 7 :**విద్యార్థులు లక్ష్యసాధనే ధ్యేయంగా చదువులు సాగించాలని పార్డ్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బేతాళ వీరస్వామి సూచించారు.నియోజకవర్గంలోని గోపాలపురం మండలం వాదాలకుంట గ్రామానికి చెందిన పాముల రమణమ్మ తిరుపతిరావు దంపతుల ద్వితీయ కుమార్తె అభినయశ్రీ ఇటీవల జరిగిన నీట్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకు పొంది ఎంబిబిఎస్ సీటు సాధించారు.ఈ సందర్భంగా పార్డ్ ఇండియా సంస్థ అధ్వర్యంలో అభినందన కార్యక్రమం ఆదివారం సాయంత్రం నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న వీరస్వామి మాట్లాడుతూ విద్యను ప్రోత్సహించి ఎంతోమందిని విద్యావంతులు చేయాలనేదే తమ సంస్థ ప్రధాన ధ్యేయం అన్నారు.మనిషి కేవలం విద్య ద్వారా మాత్రమే అనుకున్న లక్ష్యాలను సాధించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.అందులో భాగంగానే సంస్థ ఆధ్వర్యంలో బడి తరువాత పిల్లలకు ట్యూషన్ తరగతులు,కంప్యూటర్ శిక్షణ విద్యార్థులకు వివిధ రకాల పోటీ పరీక్షలకు తర్ఫీదు వంటివి ఏర్పాటు చేస్తూ ఉంటామన్నారు.మారుమూల గ్రామానికి చెందిన అభినయ శ్రీ పట్టుదలతో చదివి ఎంబీబీఎస్ సీటును కైవసం చేసుకోవడం అభినందనీయం అన్నారు.విద్యార్థిని విద్యార్థులు లక్ష్యానికి చేరుకోవడానికి పట్టుదల కృషితో చదువుకోవాలని హితవు పలికారు.కార్యక్రమంలో భాగంగా అభినయ శ్రీ ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహుకరించారు.ఈ కార్యక్రమంలో సంస్థ కార్యవర్గ సభ్యులు అంబటి శ్రీనివాసరావు,కారుమంచి గణేష్,మోసాల కొండలరావు,దొడ్డిగర్ల వెంకటేశ్వరరావు,ఇంజమూరి సుబ్బారావు,ధర్మ,బెల్లపు శ్రీనివాసరావు,వీర్రాజు,హరి,అచ్యుతరావు,సుంకవల్లి సత్తిరాజు తదితరులు అధిక పాల్గొన్నారు.

# అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ను పరామర్శించిన ఎంపీల బృందం



**ఏలూరు డిసెంబర్ 7 పెన్ పవర్:** అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ను ఆదివారం ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పరామర్శించారు. కడప జిల్లా ఎర్రగుంట్ల మండలం పొట్లదుర్తి గ్రామంలో సీఎం రమేష్ మాతృమూర్తి కొద్ది రోజుల క్రితం మరణించగా, ఇవాళ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పరామర్శించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. రమేష్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల నిమిత్తం ఢిల్లీ లో ఉన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తో పాటు పలువురు ఎంపీలు ఈరోజు తమ సహచర ఎంపీ సీఎం రమేష్ ను పరామర్శించేందుకు ప్రత్యేకంగా కడప వెళ్లారు. వీరిలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్, గత లోక్ సభలో ఎంపీగా ఉండి ప్రస్తుతం ఢిల్లీ బీజేపీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న పర్వేష్ వర్మ, నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు,ఇతర లోక్ సభ ఎంపీలు ఉన్నారు.

# టిట్కోయలను రుణమాఫీ చేయాలని కనీస అవసరాలు కల్పించాలి.

**తాడేపల్లిగూడెం,పెన్ పవర్, డిసెంబర్ 07.**అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో ఈరోజు తాడేపల్లిగూడెంలో టిట్కోయలను రుణమాఫీ చేయాలని కనీస అవసరాలు తీర్చాలని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని మహిళలు బయటకు వచ్చి ర్యాలీ నిర్వహించి రోడ్డుమీద రాస్తారోకో చేశారు ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం సెక్రటరీ పొగాకు పూర్ణ పాల్గొని ఏ బ్లాక్ లో వాళ్లందరికీ రుణమాఫీ జరిగిందని అదేవిధంగా కూడా రుణమాఫీ చేయాలని వైయస్సార్ ప్రభుత్వం ఉన్నప్పుడు బ్యాంకు రుణాలు కడుతుంటే ఈ టిడిపి ప్రభుత్వం అడ్డుకుందని ఈరోజున మళ్లీ వీళ్ళే బ్యాంకు రుణాలు కట్టమంటున్నారని రికవరీ బాయ్స్ వచ్చి మహిళల మీద అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని వీటిని అడ్డుకోవాలని మాకు రుణమాఫీ చేయాలని కనీస అవసరాలు తీర్చాలని పాముల బెడదను తగ్గించాలని శుభ్రంగా చెత్తను ఎత్తివేయాలని ఈ రుణమాఫీ కనీస అవసరాలు తీర్చే వరకు మహిళలందరము కూడా మేము పోరాటం చేస్తామని వాళ్ళకి అండగా ఉంటుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బి యశోద ఎం పావని మండల కార్యదర్శి పి.సత్యవతి మహిళలు పాల్గొన్నారు



# ఉద్యోగుల కోసం కొత్త బిల్లు : రైట్ టు డిస్ కనెక్ట్ అమలవుతుందా? సాధ్యమేనా?

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇప్పుడు అంతా గొడ్డు చాకిరీనే. ఎప్పుడో ఉదయం 8 గంటలకు పని మొదలుపెడితే.. రాత్రి 10 , 11 అయ్యేవరకూ వేళాపాళా లేని పనులు.. ఉద్యోగులను పీల్చి పిప్పి చేస్తున్న యాజమాన్యాలు. జీతాల కోసం తప్పని వెతలు. కార్మిక మూస చట్టాలతో ఇన్నాళ్లు ఉద్యోగులకు అసలు హక్కులు లేకుండా పోయాయి. అయితే కేంద్రం కార్మికుల కష్టాలను గమనించి కొత్త కార్మిక చట్టానికి రూపకల్పన చేసింది. అయితే ఇప్పుడు దీని అమలు కత్తిమీద సాములా మారింది. ఎందుకంటే కేంద్రం ఎన్ని చట్టాలు చేసినా వాటిని అమలుచేయాల్సిన యాజమాన్యాలు, అధికారులు నిక్కచ్చిగా ఉంటారా? ఉద్యోగుల కష్టాలు తీరుతాయా? అన్నది పెద్ద ప్రశ్నగా మారింది.పార్లమెంట్ లో తాజాగా కొత్త కార్మిక బిల్లు ప్రవేశపెట్టడంతో దీనిపైనే చర్చ జరుగుతోంది. ఇది ఉద్యోగులకు 'రైట్ టు డిస్ కనెక్ట్' అంటే పని నుంచి విరామం తీసుకునే హక్కును కల్పిస్తుంది. ఇది ఐటీ రంగం వంటి వాటిలో ఉన్న ఉద్యోగులకు వ్యక్తిగత జీవితం, వృత్తి పరమైన బాధ్యతలకు మధ్య సమతుల్యతను సాధించడంలో సహాయపడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ దీని అమలు పైనే అందరి దృష్టి నెలకొని ఉంది.



**ఏంటీ 'రైట్ టు డిస్ కనెక్ట్' బిల్లు.. ఏముంది? ఎందుకోసం?**

ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే ఈ 'రైట్ టు డిస్ కనెక్ట్ బిల్ 2025' ను ప్రవేశ పెట్టారు. పనివేళల తర్వాత యజమానుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, ఈమెయిల్స్ కు స్పందించకుండా ఉండే హక్కును ఈ బిల్లు ప్రతీ ఉద్యోగికి ఇస్తుంది. ఒక ఉద్యోగి పనివేళలు దాటిన తర్వాత కాల్స్, లేదా ఈమెయిల్స్ కు స్పందించకపోయినా దానిపై కంపెనీల ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఈ బిల్లు రక్షణ కల్పిస్తుంది. 10 కంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న కంపెనీలు, ఉద్యోగుల లేదా వారి ప్రతినిధులతో కలిసి పనివేళలు దాటి తర్వాత పనిచేసే నిబంధనలు , షరతులపై చర్చలు జరపాలి. ఒకవేళ ఉద్యోగులు పనిచేస్తే వారికి ఓవర్ టైమ్ వేతనం చెల్లించాలి. ఈ నిబంధనను పాటించని కంపెనీలకు జరిమానా విధించాలని కూడా ఈ బిల్లులో పొందుపరిచారు. ఉద్యోగుల వర్క్ లైఫ్ బ్యాలెన్స్ పై కౌన్సిలింగ్ సేవలు, డిజిటల్ డిటాక్స్ కేంద్రాల ఏర్పాటుకు ఈ బిల్లు సిఫారసు చేస్తుంది.

భారత దేశంలో ఉద్యోగుల పని పరిస్థితులు అమెరికా, యూరప్ మార్కెట్ ల కంటే భిన్నంగా ఉంటాయి. ఇక్కడ వర్క్ లైఫ్ బ్యాలెన్స్ పై అంతగా దృష్టి పెట్టరు. విదేశాల్లో మాత్రం అది స్ట్రిక్ట్ గా అమలవుతుంది. ఉద్యోగులు పనివేళలు ముగిసిన తర్వాత కూడా తమ యజమానుల నుంచి వచ్చే ఫోన్స్ కాల్స్, ఈమెయిల్స్ కు అందుబాటులో ఉండాలని ఇండియాలో విపరీతమైన ఒత్తిడి ఉంటుంది. ఇలా ఉండడం వల్ల భారత్ లో ఉద్యోగులు తమ వర్క్ లైఫ్ బ్యాలెన్స్ కోల్పోతున్నారు. నేటి డిజిటల్ సంస్కృతి కారణంగా ఏర్పడుతున్న ఒత్తిడిని అధిగమించడానికి విరామం అవసరం. ఆరోగ్యకరమైన వర్క్ లైఫ్ బ్యాలెన్స్ అనేది మన జీవితానికి సమతుల్యతను ఇస్తుంది. ఈ బిల్లు ఉద్యోగుల సంక్షేమం కోసం ఒక ముఖ్యమైన చర్యగా పేర్కొంటున్నారు.ఇప్పటికే విదేశాల్లో ఈ బిల్లు అమల్లో ఉంది. యూరప్ దేశాలు, ఫ్రాన్స్ వంటి దేశాల్లో ఇప్పటికే రైట్ టు డిస్ కనెక్ట్ అనేది సాధారణ పద్ధతిగా ఉంది. కానీ భారత్ లో మాత్రం ఉద్యోగలకు ఇది పూర్తిగా కొత్త విషయంగా ఇప్పుడే ప్రాచుర్యంలోకి వచ్చింది. ఈ బిల్లుపై దేశంలో చర్చ జరుగుతోంది.

**బిల్లు ఆమోదం పొందుతుందా?**

ఈ బిల్లును ఎన్సీపీ ఎంపీ ప్రతిపాదించారు. అధికార ఎన్డీఏ బీజేపీ నుంచి ఈ బిల్లు రాలేదు. సో పూర్తిగా ఇదో ప్రైవేట బిల్లు.. ఇలాంటి ప్రైవేటు బిల్లులు చట్టాలుగా మారడం చాలా అరుద. 1970 తర్వాత ఒక్క ప్రైవేటు బిల్లు కూడా పార్లమెంట్ లో ఆమోదం పొందలేదు. ప్రస్తుతానికి ఈ బిల్లు పార్లమెంట్ లో చట్టంగా మారే అవకాశాల తక్కువగా ఉన్నప్పటికీ ఉద్యోగుల శ్రేయస్సు , వర్క్ లైఫ్ బ్యాలెన్స్ పై చర్చను మాత్రం దేశంలో బలంగా ముందుకు తీసుకొచ్చింది. ప్రభుత్వం ఈ విషయంలో ఎలా స్పందిస్తుందనేది వేచిచూడాలి.

# ఎలా గెలవాలో తెలుసట...బీజేపీ ఎమ్మెల్యే రచ్చ !



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎన్నికల్లో గెలుపు అన్నది ఒక మ్యాజిక్. అది ఎలా వస్తుంది అంటే ఎవరికీ తెలియదు, మరీ ముఖ్యంగా ఈ దేశంలో నాయకులు చాణక్య వ్యూహాలు వేస్తారు అని అంతా అనుకుంటారు. కానీ ప్రజలు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతం ఓటర్ల తెలివి ముందు ఎవరూ పనికి రారు. ఎంత పెద్ద నాయకుడు అయినా జనాలు ఇట్టే ఓడించి వారి ప్లేస్ ఏమిటో చూపిస్తారు. అయితే గెలుపు ఇచ్చే కిక్కు అలాంటిది. అంతే కాదు అధికారం చేతిలో ఉంటే ఆ మజాయే వేరు. చాలానే నోటి నుంచి అనిపిస్తుంది. ఇపుడు ఒక బీజేపీ ఎమ్మెల్యే గారి పరిస్థితి అలాగే ఉంది అని అంటున్నారు. ఏపీలో బీజేపీకి చెందిన ఎమ్మెల్యే పార్థసారథి తన దూకుడుతో కూటమిలో రచ్చ చేస్తున్నారు అని అంటున్నారు.

**అదోని ఎమ్మెల్యేగా :**

బీజేపీకి చెందిన పార్థసారథి 2024 ఎన్నికల్లో కూటమి తరఫున పోటీ చేసి గెలిచారు. నిజంగా రాయలసీమ అందునా వైసీపీకి కంచుకోట అయిన కర్నూలు జిల్లాలోని సీటు నుంచి బీజేపీ గెలవడం అంటే అది ఆషామాషీ అయితే కాదు. కానీ వైసీపీ మీద తీవ్రంగా ఉన్న అసంతృప్తి కూటమి పార్టీలు అన్నీ ఐక్యంగా పనిచేయడం, ఒక ప్రభంజనం క్రియేట్ కావడంతో జనాలు కూటమికి 94 శాతం స్ట్రైక్ రేట్ ఇచ్చారు. అలా అద్భుతమైన విజయం దక్కింది. అందులో బీజేపీ ఉంది కాబట్టి సీట్లు దక్కాయి. కానీ ఎవరైనా ఈ గెలుపు తనదని తన సొంతమని అనుకుంటే పొరపాటే. కానీ అదోని ఎమ్మెల్యే పార్థసారథి మాత్రం తానే సొంతంగా గెలిచాను అని భావిస్తున్నారు అని అంటున్నారు

**సవాల్ చేస్తున్నారుగా :**

తాను సొంత బలంతోనే గెలిచాను అని భావిస్తున్న పార్థసారథి ఇటీవల పార్టీ క్యాడర్ తో నిర్వహించిన ఒక సమావేశంలో మాట్లాడుతూ తనకు ఎలా గెలవాలో తెలుసు అని వ్యాఖ్యానించారు అని అంటున్నారు. తాను ఎవరినీ అసలు పట్టించుకోనని తనకు గెలుపు దారులు తెలుసు అని ఓడించే వారే లేరని కూడా ఆయన అన్నట్లుగా చెబుతున్నారు. దాంతో ఇది వివాదంగా మారుతోంది. పైగా సోషల్ మీడియా యుగం కావడంతో ఈ వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయని అంటున్నారు.

**టీడీపీని దూరం :**

ఇక ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత అందరినీ కలుపుకుని పోవాల్సిన బీజేపీ ఎమ్మెల్యే వారిని దూరం చేసుకుంటున్నారు అని విమర్శలు ఉన్నాయి. దాంతో టీడీపీ నేతలు ఎమ్మెల్యే తీరు మీద ఆగ్రహంగా ఉంటూ దూరం పాటిస్తున్నారు అని అంటున్నారు. అదోనికి గతంలో టీడీపీ ఎమ్మెల్యేగా చేసిన మీనాక్షి నాయుడుకు మంచి బలం ఉంది. 2024 ఎన్నికల్లో ఆయనే పోటీ చేయాలని అనుకున్నారు. అయితే కూటమి పార్టీల పొత్తు ధర్మంతోనే ఆయన తన సీటుని వదులుకున్నారు. కానీ గెలిచిన తరువాత బీజేపీ ఎమ్మెల్యే తీరు వేరేగా ఉండడంతో ఆయన వర్గం అయితే గుర్రుగా ఉందని అంటున్నారు. ఇలా అదోనిలో టీడీపీ వర్సె బీజేపీగా రచ్చ సాగుతోంది. దానికి తోడు అన్నట్లుగా ఇపుడు ఎమ్మెల్యే సవాల్ చేస్తున్నట్లుగా చేసిన వ్యాఖ్యలతో మరింత అగ్గి రాజుకుంటోంది అని అంటున్నారు.

**ఆయనకు నో :**

ఈసారికి ఇలా అయిపోయింది కానీ వచ్చే ఎన్నికల్లో మళ్ళీ బీజేపీకి టికెట్ ఇచ్చినా లేక ప్రస్తుత ఎమ్మెల్యేకు టికెట్ ఇచ్చినా సహకరించేది లేదని టీడీపీకి చెందిన మాజీ ఎమ్మెల్యే వర్గం అంతా తెగేసి చెబుతోంది. బహిరంగంగానూ చెబుతోంది అని అంటున్నారు. దాంతో కూటమి పెద్దలకు ఈ రచ్చ పెద్ద తలనొప్పిగా మారింది అని అంటున్నారు. నాయకులు అన్న వారు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కూటమిలో అంతా ఒక్కటిగా ఉండాలని అధినాయకులు చెబుతూంటే దిగువన మాత్రం సీన్ వేరే విధంగా ఉందని అంటున్నారు.

# ముందు జగన్... వెనక వాహనాలలో కట్టలే కట్టలు

**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ లోక్ భవన్ లోకి మొదటి సారి అడుగు పెడుతున్నారు. అది కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు వెళ్ళిన వెంటనే. తాజాగా బాబు లోక్ భవన్ గా మారిన రాజ్ భవన్ లోకి వెళ్ళి వచ్చారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ తో ఆయన మర్యాదపూర్వకమైన భేటీ వేసి పలు అంశాలను చర్చించారు. ఇపుడు విపక్ష నేత జగన్ వంతు అన్నట్లుగా ఉంది. జగన్ కూడా గవర్నర్ ని కలవబోతున్నారు. ఈ మేరకు లోక్ భవన్ అధికార వర్గాలు గవర్నర్ తో అపాయిట్మెంట్ ని ఖరారు చేశారు.

**17న నజీర్ తో మీట్ :**

ఈ నెల 17న వైఎస్ జగన్ వైసీపీకి చెందిన ముఖ్య నేతలు అంతా కలసి ఆ రోజు సాయంత్రం నాలుగు గంటలకు గవర్నర్ అబ్దుల్ నజీర్ తో భేటీ కాబోతున్నారు. ఈ సందర్భంగా ఏపీలో కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా సేకరించిన కోటి సంతకాల ప్రతులను గవర్నర్ కి చూపించనున్నారు అని అంటున్నారు. ఇక ఏపీలో మొత్తంగా ఉన్న 26 జిల్లాల నుంచి సేకరించిన ఈ సంతకాలకు సంబంధించిన పత్రాలను గవర్నర్ కి చూపించందుకు భారీ ఎత్తున తరలించనున్నారు అని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**ప్రైవేట్ పై వైసీపీ పోరు :**

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ మీద వైసీపీ పోరు చేపట్టింది. నాలుగు నెలల క్రితం పార్టీ అధినాయకత్వం దీని మీద పిలుపు ఇచ్చింది. ఈ మేరకు పార్టీ నేతలు క్యాడర్ కోటి సంతకాల



సేకరణకు రంగంలోకి దిగారు. ఇక మొత్తానికి ఈ సంతకాల సేకరణ కార్యక్రమం పూర్తి చేసిన వైసీపీ దీనిని గవర్నర్ ముందుకు తీసుకుని వెళ్ళాలని చూస్తోంది. ఇక గవర్నర్ సైతం ప్రతిపక్ష నేతకు అపాయింట్మెంట్ ఇచ్చారు. ఇదిలా ఉంటే గవర్నర్ తో భేటీకి ఎంత మంది పార్టీ నేతలు వెళ్తారు, ఎవరెవరు వారు ఉంటారు అన్నది కూడా చర్చగా ఉంది.

**ఏమి మాట్లాడుతారు :**

ఇక గవర్నర్ తో జగన్ భేటీ మీద ఆసక్తి ఏర్పడింది. ఇటీవల కాలంలో జగన్ గవర్నర్ ని కలవలేదు. దాంతో ఆయన భేటీలో ఏమేమి అంశాలు మాట్లాడుతారు అన్నది కూడా చర్చగా మారింది. కేవలం ప్రైవేట్ మెడికల్ కాలేజీల మీదనేనా లేక మరిన్ని ఇతర అంశాల మీద కూడా మాట్లాడుతారా అన్నది కూడా అంతా ఆసక్తిగా చూస్తున్నారు. అయితే కోటి సంతకాల కోసం చేపట్టిన కర్యక్రమం విజయవంతం అయింది అని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.

**ఆకర్షించేలా :**

ఇక కోటి సంతకాల ప్రతులు అంటే కట్టలు కట్టలుగా ఉంటాయి. దాంతో వీటిని ఎలా లోక్ భవన్ కి చేరుస్తారు అన్నది ఇక్కడ కీలక పాయింట్. ఒక వినతి పత్రం కాదు, అలాగే మరో చిన్న విషయం కాదు, పైగా వైసీపీ ప్రతిష్టగా తీసుకున్న తొలి కార్యక్రమంగా ఇది ఉంది. అందుకే ప్రత్యేక వాహనాల ద్వారా ఏపీ ప్రజల మొత్తం ఫోకస్ ని ఈ వైపుగా తిప్పుకునేందుకు ప్రత్యేక వాహనాలనే వైసీపీ రంగంలోకి తెస్తోంది అని అంటున్నారు. మరి దీని మీద గవర్నర్ ఎలా రియాక్ట్ అవుతారు. ఏ విధంగా వైసీపీ ఈ పోరాటానికి లాజికల్ ఎండ్ కార్డు వేస్తుంది అన్నది ముందు ముందు చూడాల్సి ఉంది. ఏది ఏమైనా ఏపీలో వైసీపీ తన విపక్ష పాత్ర పోషణలో కోటి సంతకాల సేకరణ అన్నది ఒక కీలక అడుగుగా భావిస్తోంది. 2025 ఇయర్ ఎండింగ్ లో పొలిటికల్ గా వైసీపీకి ఇది బిగ్ బూస్ట్ ని ఇస్తుందని ఆ పార్టీ నమ్ముతోంది. మిగిలిన యాక్షన్ ప్లాన్ అంతా 2026 లో చూడండి అని పార్టీ నేతలు సంకేతాలు ఇస్తున్నారు. సో వెయిట్ అండ్ సీ.

# 'విలాస' నగరాలు లేవు.. భారత్ ఎందుకిలా?



**హైదరాబాద్ పెన్ పవర్:** తాజాగా ప్రపంచ వ్యాప్తంగా విలాస వంతమైన నగరాలు ఉన్న దేశాల జాబితా విడుదలైంది. ప్రతి సంవత్స రం.. ఈ జాబితాను విడుదల చేస్తున్నారు. తద్వారా ప్రపంచ స్థాయి పర్యాటక రంగాన్ని మరింత పెంచేం దుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ జాబితాను %-%జులియస్ బేర్ గ్లోబల్ వెల్త్ అండ్ లైఫ్ స్టైల్%-% సంస్థ విడుదల చేస్తుంది. ప్రపంచ పర్యాటక కేంద్రాలుగా.. విలాసవంతమైన నగరాలను ఈ జాబితాలో పేర్కొంటారు.అందరూ ఊహించినట్టుగానే ప్రతి ఏటా సింగపూర్ ఈ జాబితాలో తొలిస్థానంలో ఉంది. లండన్(బ్రిటన్ రాజధాని), హాంకాంగ్(చైనా). మొనాకో వంటివి తర్వాత స్థానాల్లో ఉన్నాయి. అయితే.. భారత్ మాత్రం తొలి పది దేశాల్లో ఎక్కడా చొటు దక్కించుకోలేక పోయింది. పైగా.. 20వ స్థానంలో నిలిచింది. అది కూడా.. మహారాష్ట్ర రాజధాని ముంబైకి మాత్రమే ఆ అవకాశం చిక్కింది. దీనికికారణం.. ఏంటి? ఎందుకు? అనేది ఇప్పుడు ఆసక్తిగా మారింది. ఇప్పటి వరకు పది లక్షల మంది ఈ కారణాలపై గూగుల్‌లో వెతకడం గమనార్హం.ప్రధానంగా భారత్ ఎప్పుడూ విలాసవంతమైన జీవన శైలిని కోరుకోదు. విలాసవంతమైన మానసిక స్థయి ర్యాన్ని మాత్రమే కోరుకుంటోంది!. పైగా నూటికి 92 శాతం మంది ఆధ్యాత్మిక భావనలు ఉన్నవారే కనిపి స్తారు. అంతేకాదు.. దేవ భూమిగా, వేద భూమిగా పేరున్న భారత్‌లో విచ్చలవిడి శృంగారానికి.. విచ్చలవిడి వ్యవహారాలకు ఎవరూ ఇష్టపడరు. కుటుంబ వ్యవస్థకు ప్రపంచ దేశాల్లో వాల్యూ ఇస్తున్న ఏకైక దేశం భారత్ కావడం కూడా గమనార్హం.ఇక, విలాసవంతమైన నగరాల జాబితాను పరిశీలిస్తే.. విచ్చలవిడి శృంగార అనుమతులకు ఆయా దేశాలకు పెట్టింది పేరుగా ఉన్నాయి. అదేవిధంగా జూదం సహా ఇతర అంశాల్లోనూ ఆయా దేశాలకు అనుమతులు ఉన్నాయి. పైగా.. భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశంలో పొదుపు గా జీవించాలన్న భావన ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తుండడం కూడా భారత్‌ను ఈజాబితాలో 20వ స్థానానికి పరిమితం చేసింది.

# మీడియాలో 'స్తబ్దత'.. మంచిదేనా?



**హైదరాబాద్ పెన్ పవర్:** రెండు తెలుగు రాష్ట్రాలలోనే కాదు.. దేశవ్యాప్తంగా కూడా మీడియాలో ఒక స్తబ్దత రాజ్యమేలుతోంది!. ఇది మీడియా అంటే గిట్టని వారు.. మీడియా పై నిందలు వేసే వారు చెబుతున్న మాట కాదు. ఐక్యరాజ్యసమితి లోని మీడియా విభాగం ప్రపంచ స్థాయి మీడియాపై చేసి సర్వేలో ఇటీవల వెల్లడించిన విషయాలు. భారత దేశానికి వచ్చే సరికి.. ఒక స్తబ్దత రాజ్యమేలుతోందన్నది ఈ సర్వే సారాంశం.ముఖ్యంగా భావప్రకటనా స్వచ్ఛకు అగ్రతాంబూలం ఇచ్చే భారత్ వంటి దేశాల్లో.. మీడియాకు ప్రాధాన్యం ఉంది. కానీ, 2014 తర్వాత.. ఎందుకో.. మీడియా స్తబ్దతకు తార్కాణంగా మారిందన్నది ఐక్యరాజ్యసమితి చేసిన విశ్లేషణ. అంతేకాదు.. భారత్‌లో చోటు చేసుకున్న అనేక పరిణామాలను.. ప్రపంచ దేశాలకు చెందిన మీడియా ప్రాజెక్టు చేసేవరకు కూడా బయటకు రాకపోవడాన్ని ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితి నివేదిక స్పష్టం చేయడం గమనార్హం.ఉదాహరణకు ఏపీలో జరిగిన సెకీ ఒప్పందం.. ఈ క్రమంలో చేతులు మారిన సొమ్ము.. వంటివి అమెరికా పత్రిక వాషింగ్టన్ పోస్టు వెలికి తీసే వరకు బయటకు రాలేదు. అదేవిధంగా ఇటీవల గౌతం అదానీకి.. ఎల్ ఐసీ షేర్లను బదలాయిస్తున్న వ్యవహారం కూడా.. ఫ్రెంచ్ పత్రిక బయట పెట్టే వరకు వెలుగు చూడని విషయాన్ని కూడా ఐక్యరాజ్యసమితి ప్రస్తావించింది. ఇవి మీడియాలో నెలకొన్న స్తబ్దతకు ఉదాహరణలని పేర్కొంది.ఇదేసమయంలో 2014కు ముందు 2-జీ స్పెక్ట్రం కుంభకోణం స్థానిక మీడియా ద్వారానే వెలుగు చూసిన విషయాన్ని ప్రస్తావించింది. ఇక, ప్రత్యేకంగా పేర్కొనకపోయినా.. %-%స్థానిక%-% మీడియా సంస్థల్లోనూ విధానపర మైన పక్షవాతం(ఆర్గనైజేషనల్ పెరాలిసిస్) కొనసాగుతోందని సమితి తెలిపింది. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు ఇబ్బంది కలిగించే అంశమని అభిప్రాయపడడం గమనార్హం.అయితే.. ఒక్క భారత్‌లోనే ఇలా ఉందా? ఇతర దేశాల్లో లేదా? అనే ప్రశ్నలకు కూడా సమాధానం చెబుతూ.. %-%విశ్వగురు%-%గా ప్రపంచ దేశాలకు దిశానిర్దేశం చేస్తున్న భారత్‌ను తలమానికంగా భావిస్తున్నట్టు పేర్కొనడం గమనార్హం.

# అరవై ఏళ్ల వయసులో బెనెల్లీ బైక్ పై దూసుకెళుతూ ఆశ్చర్యపరుస్తున్న బామ్మ





**హైదరాబాద్ పెన్ పవర్:** అరవై ఏళ్ల వయసులో బైక్ నడపడం నేర్చుకుని యువకులతో పోటీపడుతూ ఆశ్చర్యపరుస్తుందో బామ్మ! తమిళనాడులోని కోయంబత్తూరుకు చెందిన లతా శ్రీనివాసన్ బండి నడపడం కేవలం రెండు రోజుల్లోనే నేర్చేసుకున్నారు. ఆ వయసులో చాలామంది ఇంటికే పరిమితమవుతుంటారు. కానీ లతా శ్రీనివాసన్ మాత్రం ఉత్సాహంగా బైక్ నడపడం నేర్చుకున్నారు. కేఫే క్రూయిజర్స్ మోటార్ సైకిల్ అకాడమీలో యువతీయువకులతో కలిసి శిక్షణ తీసుకున్నారు. మొదటి రోజే క్లచ్, బ్రేక్, గేర్ మార్చడం వంటి ప్రాథమిక విషయాలన్నీ నేర్చుకున్న లతా శ్రీనివాసన్.. రెండో రోజు ఎంతో బరువుండే బెనెల్లీ బైక్ ను స్మూత్‌గా నడిపి ట్రైనర్లను సైతం ఆశ్చర్యపరిచారు.గతంలో ఓ కార్పొరేట్ కంపెనీలో మేనేజర్ గా పనిచేసిన లతా శ్రీనివాసన్ కు చిన్నప్పటి నుంచే బైక్ రైడ్ చేయాలని కోరిక. అయితే, ఎప్పుడూ ప్రయత్నించలేదని ఆమె చెప్పారు. అయితే సైక్లింగ్ పై తనకు అనుభవం ఉందన్నారు. గతంలో ఒక్కరోజులో 50 కిలోమీటర్లు సైకిల్ తొక్కి రికార్డ్ నెలకొల్పినట్లు చెప్పారు. ఇటీవల ఉద్యోగ విరమణ చేయడంతో ఇంట్లో ఖాళీగా ఉండలేక బైక్ నేర్చుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. మోటార్ సైకిల్ అకాడమీలో చేరి సీరియస్ గా బైక్ నేర్చుకోవడం ప్రారంభించానన్నారు. ప్రస్తుతం బెనెల్లీ బైక్ పై రైడ్ చేస్తూ తోటి వాహనదారులను ఆశ్చర్యానికి గురిచేస్తున్నారు.

# టీడీపీ వర్సెస్ వైసీపీ : ...అక్కడ ముందే హీట్



**హైదరాబాద్  పెన్ పవర్:** ఏపీ కాంగ్రెస్ నుంచి రెండు సార్లు గెలిచి ఒకసారి మంత్రి కూడా అయిన సాకే శైలజానాథ్ పీసీసీ చీఫ్ గా కూడా పనిచేశారు. ఆయన 2024 ఎన్నికల తరువాత వైసీపీలో చేరిపోయారు. దాంతో ఆయన సొంత సీటు శింగనమలను జగన్ ఇంచార్జిగా చేశారు. దాంతో అక్కడ రాజకీయ వేడిని ముందే పుట్టిస్తున్నారు ఈ సీనియర్ నేత. ఎన్నికలు చూస్తే ఇంకా మూడేళ్ళకు పై దాటి ఉన్నాయి. అయినా సరే తనదైన స్టైల్ లో పొలిటికల్ బ్యాటింగ్ ని స్టార్ట్ చేశారు. అక్కడ తొలిసారి గెలిచిన టీడీపీ ఎమ్మెల్యే బండారు శ్రావణితో ఢీ కొడుతూ పార్టీ పట్టుని పెంచే పనిలో పడ్డారు.

**వైసీపీకి బలం :**

రాయలసీమలో వైసీపీకి బలం ఉంది. అయితే అనంతపురం జిల్లాలో టీడీపీ చాలా సీట్లలో గట్టిగానే ఉంది. అందులో శింగనమలలో కూడా టీడీపీ జెండా బాగానే ఎగుతోంది. 2024 ఎన్నికల్లో వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతిని కాదని ట్రక్ డ్రైవర్ గా ఉన్న వీరాంజనేయులుకి టికెట్ ఇచ్చింది. ఆయన మంచి అభ్యర్థి అయినా అంగబలం అర్థ బలం సరిపోలేదు. ఇక ఎన్నికల్లో ఓటమి తరువాత కూడా ప్రతిపక్షంలో పార్టీని నడిపించలేకపోయారని చెప్పుకున్నారు. అదే సమయంలో శైలజానాథ్ కాంగ్రెస్ నుంచి వైసీపీలోకి రావడంతో ఆయనకు ఈ సీటు ఇచ్చారు. ఇక ఎన్నికలు ఎంతో దూరంలో ఉన్నా ఈ సీనియర్ నాయకుడు జోరు పెంచుతున్నారు.

**పోటా పోటీ గా :**

ఇక శింగనమలలో పోటాపోటీగా రాజకీయం సాగుతోంది. అక్కడ అధికార పార్టీ ఎమ్మెల్యే బండారు శ్రావణి కూడా దూకుడుగానే ఉంటారు. పైగా సిట్టింగ్ ఎమ్మెల్యే కావడం యువ నాయకురాలు కావడంతో తన పాబల్యం పెంచుకునేందుకు చూస్తున్నారు. ఆమె ఒక వైపు ప్రభుత్వ కార్యక్రమాలను జనంలో ఉంచుతూ ప్రచారం చేస్తున్నారు. ఇక్కడ అసలైన ప్రతిపక్ష పాత్రని శైలజానాథ్ పోషిస్తున్నారు. ఆయన తాజాగా అరటి గెలలను మెడలో వేసుకుని భారీ ర్యాలీని రైతులతో నిర్వహించి అందరి దృష్టిని ఆకట్టుకున్నారు. అరటి రైతులకు గిట్టుబాటు ధర లేదని చెబుతూ ఆయన కూటమి ప్రభుత్వం మీద భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు

**జనరల్ కేటగిరి లోకి :**

అంతే కాదు ఏ ఇష్యూ అయినా జనంలో అంటున్నారు. దాంతో ఇక్కడ రాజకీయం చూస్తే హీటెక్కిపోతోంది. వచ్చే ఎన్నికల్లో శైలజానాథ్ కి టికెట్ వైసీపీ నుంచి ఖాయమని అంటున్నారు. మరి టీడీపీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేకి ఇస్తారా లేదా అన్నది చూడాలి. అయితే ప్రస్తుతానికి శింగనమల రిజర్వుడు నియోజకవర్గం గా ఉంది. రేపటి రోజున పునర్ విభజన జరిగితే జనరల్ కేటగిరి లోకి వెళ్తుంది అని అంటున్నారు. దాంతో 2029 ఎన్నికల్లో ఎవరు పోటీ చేస్తారో కూడా తెలియదు. కానీ వైసీపీ టీడీపీల తీరు చూస్తే మాత్రం రేపో మాపో ఎన్నికలు అన్నట్లుగానే సీన్ ఉందని అంటున్నారు.

# మెస్సీ భారత పర్యటన వేళ.. రొనాల్డో చేసిన పని తెలిస్తే అవాక్కే



**హైదరాబాద్  పెన్ పవర్:** ఇప్పుడంతా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) యుగం..! మూడేళ్ల కిందట మొదలైన ఈ ప్రభంజన ఎటుపోతుందో తెలియనంత వేగంగా దూసుకెళ్తోంది..! ఏఐ మనిషి జీవితంలో భాగం అవుతుందా? మనిషినే డామినేట్ చేస్తుందా? అనే చర్చ నడుస్తోంది. ఈ క్రమంలో ఏఐలోకి దూసుకొచ్చింది పర్ ప్లెక్సిటీ. భారతీయుడైన అరవింద్ శ్రీనివాస్ స్థాపించిన ఈ సంస్థ సంచలనాలు నమోదు చేస్తోంది. ఏఐలో పెద్దన్న అయిన చాట్ జీపీటీని మించి పోతోందనే విశ్లేషణలు వస్తున్నాయి. దీనిని ఏఐలో ఆన్సర్ ఇంజన్ గానూ అభివర్ణిస్తున్నారు. ప్రశ్నించడమే ఆలస్యం.. జవాబే కాకుండా దానికి సంబంధించిన ఆధారాలనూ సమకురూస్తూ విశేష ఆదరణ చూరగొంటోంది. సందర్భాన్ని కూడా సమగ్రంగా విశ్లేషించడం పర్ ప్లెక్సిటీని ప్రత్యేకంగా నిలుపుతోంది.

**పోటీని తట్టుకుని.. మేటిగా ఎదిగి..**

ఓపెన్ ఏఐ శకంలో ఎంత గొప్పగా ఉన్నా పోటీని తట్టుకోవడం కష్టంగా మారింది. కానీ, పర్ ప్లెక్సిటీ దీనినీ అధిగమించింది. ఓవైపు ఏఐకి మదర్ లాంటి చాట్ జీపీటీని ప్రఖ్యాత సంస్థ గూగుల్ కు చెందిన జెమినైని ఢీకొంటూ భారతీయుడు అరవింద్ శ్రీనివాస్ నెలకొల్పిన పర్ ప్లెక్సిటీ దూసుకెళ్తోంది. టెక్నాలజీలో పారదర్శకత, స్పష్టతతో యూజర్లను ఆకట్టుకుంటోంది. దీని మోడళ్లు కూడా ఈ విధంగా ప్రత్యేకంగా ఉంటున్నాయి.

**రొనాల్డోనే కట్టిపడేసి..**

క్రిస్టియానో రొనాల్డో.. ఫుట్ బాల్ ప్రపంచంలోనే కాదు.. క్రీడా ప్రపంచంలోనే పరిచయం అక్కర్లేని పేరు. ఇలాంటి సంస్థలో ఈ ఫుట్ బాల్ దిగ్గజం, పోర్చుగల్ కు చెందిన రొనాల్డో పెట్టుబడి పెట్టారు. ఓవైపు అర్జెంటీనా ఫుట్ బాల్ దిగ్గజం, ఆ జట్టు కెప్టెన్ మెస్సీ భారత పర్యటనకు వస్తున్న వేళనే ఇది చోటు చేసుకోవడం గమనార్హం. ఓ భారతీయుడి సంస్థలో ఎక్కడో పోర్చుగల్ కు చెందిన రొనాల్డో పెట్టుబడి పెట్టిన ఈ పరిణామం అందరినీ ఆశ్చర్యపరిచింది. దీంతో పర్ ప్లెక్సిటీ తన రీచ్ ను ప్రపంచ స్థాయికి విస్తరించుకునే అవకాశం మరింత దగ్గరైంది.

**ఏఐ ఇండస్ట్రీలో చర్చ...**

ప్రపంచ ప్రసిద్ధ ఫుట్ బాలర్ ఒకరు.. చాట్ జీపీటీ, గూగుల్ జెమినైలను కాదని పర్ ప్లెక్సిటీ వంటి సంస్థలో పెట్టుబడి పెట్టడం ఇప్పుడు ఏఐ ఇండస్ట్రీలో చర్చగా మారింది. కోట్లాది మంది అభిమానులున్న రొనాల్డో తీసుకున్న నిర్ణయం ఏఐ ఇండస్ట్రీలో అతడి మొదటి అడుగు కూడా కావడం విశేషం. 25 ఏళ్ల అంతర్జాతీయ కెరీర్ ఉన్న రొనాల్డో ఇప్పటికే ఎన్నో పెట్టుబడులు పెట్టి ఉండొచ్చు.. కానీ, ఒక టెక్ కంపెనీలో పెట్టుబడి పెట్టడం అనేది అది కూడా భారతీయుడి కంపెనీలోనే కావడం మరింత సంచలనంగా మారింది. దీనిని ప్రొజెక్టివ్ మూవ్ అని నిపుణులు విశ్లేషిస్తుండగా, గొప్పదనాన్ని అందుకోవాలంటే ప్రతి రోజూ కొత్త ప్రశ్నలు అడగాలి. పర్ ప్లెక్సిటీలో భాగస్వామ్యం నాకు గర్వకారణం. ప్రపంచ యాంగ్జయిటీని పెంచేందుకు ప్రయత్నిస్తా.. అని రొనాల్డో స్పందించాడు.

**అరవింద్ స్పంద నిది..**

తన సంస్థలో రొనాల్డో పెట్టుబడిని పర్ ప్లెక్సిటీ సీఈవో అరవింద్ శ్రీనివాస్ స్వాగతించారు. సోషల్ మీడియాలో భావోద్వేగ నోట్ పెట్టారు. ఇది తమకు దక్కిన గౌరవం అని అభివర్ణించారు. నిరంతరం కొత్తదనాన్ని వెదికే రొనాల్డో తమకు స్ఫూర్తి అని చెప్పుకొచ్చారు. తమది ఎలైట్ కొలాబరేషన్ అని తెలిపారు. -ఫుట్ బాల్ లో చిరకాల ప్రత్యర్థి అయిన మెస్సీ భారత పర్యటనకు వస్తున్న సమయంలోనే భారతీయుడి సంస్థలో పెట్టుబడి పెట్టి రొనాల్డో ఇక్కడా తాను అతడితో పోటీ పడతానని పరోక్షంగా చాటిచెప్పాడు.

# 95 ఏళ్ల పడిలో సర్పంచ్ గా నామినేషన్..



**హైదరాబాద్  పెన్ పవర్:** ప్రతి నాయకుడు యువత రాజకీయాల్లోకి రావాలని స్పీచులు దంచికొడతాడు. యువత పూనుకుంటే దేశాన్ని, ప్రపంచాన్ని మార్చవచ్చని చెప్తారు. కానీ నేడు యువత మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. రాజకీయాలకు దూరం కాకున్నా.. ముందుండి నడిపించేందుకు జంకుతున్నారు.. ఈ నేపథ్యంలో ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో కొందరు వృద్ధాప్యంలో కూడా ప్రజల్లోకి వస్తున్నారు. అలాంటి వ్యక్తే రామచంద్రారెడ్డి. అటు యువత లేక.. ఇటు నాలాంటి అనుభవం ఉన్న వ్యక్తి లేక ప్రజలకు మంచి పాలన ఎలా అందుతుంది అనుకున్నాడో ఏమో.. 95వ పడిలో రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటున్నాడు. ఇప్పుడు సర్పంచ్ బరిలో నిలిచారు. కొడుకుతో కలిసి గ్రామంలో జోరుగా ప్రచారం కూడా చేస్తున్నాడు.

**సేవకు కట్టుబడిన కుటుంబం..**

గ్రామాల్లో రాజకీయ నాయకుల పేరు వినిపిస్తే 'అది కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే' అనే మాట ఎక్కువగా వినిపిస్తుంది. ఈ వ్యాఖ్యల్లో వాస్తవం ఉన్నప్పటికీ, కొన్ని అరుదైన మినహాయింపులు మన ముందుకు వస్తాయి. సూర్యాపేట బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తండ్రి 95 ఏళ్ల రామచంద్రా రెడ్డి అలాంటి మినహాయింపుల జాబితాలో నిలిచే వ్యక్తి. ఆయన కథ, కేవలం ఒక నాయకుడి కథ కాదు. అది ఒక విలువ, నిబద్ధత, రాజకీయ పట్ల అంకితభావం పాఠం.

సాధారణంగా 70 ఏళ్లు దాటితే శారీరకపరంగా ఇబ్బందులు ఎదురవుతాయి. 80 దాటితే ఇంట్లో విశ్రాంతి తీసుకోమని కుటుంబ సభ్యులే ఒత్తిడి చేస్తారు. కానీ 95 సంవత్సరాల వయసులోనూ దేన్నీ లెక్కచేయకుండా, గ్రామాల మధ్యలో తిరుగుతూ పార్టీ పతాకాన్ని ఎగురవేస్తే.. అది కేవలం 'పార్టీ భక్తి' కాదు, ఒక వ్యక్తి జీవితకాల విశ్వాసం.

**ఆకట్టుకుంటున్న ఆయన స్పీచ్..**

నాగార్కర్నూల్ ప్రాంతంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల సమావేశంలో ఆయన పాల్గొనడం ప్రజలకు ఆశ్చర్యాన్ని కలిగించింది. 95 ఏళ్ల వృద్ధుడు మైక్రోఫోన్ పట్టుకొని ప్రజలతో మాట్లాడుతూ కనిపించగానే, ఆ సభలో ఉండే ప్రతి ఒక్కరూ ఒక క్షణం ఆగిపోయారు. ఈ వయసులోనూ స్వేచ్ఛగా మాట్లాడే ఉత్సాహం, గ్రామస్తులతో మమేకం అయ్యే తీరు. ఇవి రాజకీయాల్లో కనిపించని విలువలు. ఎన్నికల ప్రచారమంటే 12%-%14 గంటలు పరోక్షంగా ప్రయాణాలు, సమావేశాలు, ఇంటింటి వద్ద ప్రచారం ఇవి శారీరకంగా, మానసికంగా కూడా ఒత్తిడి కలిగించే కార్యక్రమాలు. సాధారణ వ్యక్తికి కూడా ఇది కష్టమే. కానీ 95 ఏళ్ల నేత ఆ పని చేస్తే, అది తరం మధ్య వ్యత్యాసాన్ని చెరిపేసే గీత అవుతుంది. ఇంకా ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే.. రాజకీయాలు ఒక కుటుంబ వారసత్వంగా వచ్చినప్పటికీ, రామచంద్ర రెడ్డి పాత్ర దాన్ని 'పొలిటికల్ డ్యూటీ' నుండి 'సామాజిక బాధ్యత' స్థాయికి తీసుకెళ్లింది.

**ఇంకా చురుకుగా తిరుగుతూ..**

అయన కుటుంబం మొత్తం రాజకీయాలపై ఒక పునాది వేసుకున్నట్లే కనిపిస్తున్నా, రామచంద్ర రెడ్డి పాల్గొనడం ప్రజల్లో ఒక విశ్వాసాన్ని పెంచింది. 'వారిని నమ్మితే తప్పు ఉండదు' అనే భావన గ్రామాల్లో కనిపిస్తోంది. పార్టీని బలపర్చడమే ఆయన లక్ష్యం కాదు.. తరాల మధ్య విలువలు ఎలా కొనసాగాలో చూపించడం కూడా ఆయన సంకల్పం. రాజకీయాలు కేవలం అధికార సాధనమే కాదు. సమాజానికి సేవ అనే ఆయన ఇచ్చిన సందేశం యువతలో కూడా చర్చకు వస్తోంది. 95 ఏళ్ల వయసులో ప్రచారం చేయడం ఒక చిన్న విషయం కాదు. అది ఒక నాయకుడి మనోబలం, నిబద్ధత, విలువలపై అచంచల ధృఢత. ఎక్కడో కుర్చీలో కూర్చొని విశ్రాంతి తీసుకునే వయసులోనూ, ప్రజల్లో తిరిగి పార్టీ కోసం పనిచేయడం. ఇది రాజకీయ ప్రపంచంలో కనిపించని గొప్ప విలువ. ఈ యుగంలో నాయకులంటే ఫొటోలు, ప్రచారం, హడావుడే ఎక్కువ. కానీ రామచంద్ర రెడ్డి చూపిస్తున్న మార్గంలో ప్రతి నాయకుడు నడవాలి. సేవాభావం, పట్టుదల, నిజాయితీ అన్న పాఠాన్ని మరోసారి గుర్తు చేసింది. రాజకీయాలు ఎంత మారినా, కొన్ని విలువలు మాత్రం మారకూడదు. 95 ఏళ్ల రామచంద్ర రెడ్డి ఆ విలువలకు జీవం పోసే నాయకుడు.

# దృష్టి పాత వెండిపై.. ఒకే రోజులో 100 టన్నులు.. కారణం?



**హైదరాబాద్  పెన్ పవర్:** రోజురోజుకీ మార్కెట్లో బంగారం, వెండి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఒక్కోసారి ధరల్లో తగ్గుదల కనిపించినప్పటికీ అవి కేవలం రూ.100, రూ.1000 మించి తక్కువగా ఉండడం లేదు. ధరలు పెరిగితే మాత్రం రూ.2000, రూ.3 వేలు పెరుగుతున్నాయి. ఇదిలా ఉంటే మరోవైపు పాత వెండిపై అందరి దృష్టి పడింది అనే విషయం స్పష్టమవుతోంది. తాజాగా ఇండియన్ బులియన్ , జ్యువెల్లర్స్ అసోసియేషన్  అంచనా ప్రకారం.. కేవలం ఒక వారంలోనే దాదాపు 100 టన్నుల పాత వెండి అమ్ముడు అయినట్టు తెలుస్తోంది.

అయితే దేశీయ మార్కెట్లో ఒక నెలలో దాదాపు 10 నుండి 15 టన్నుల వెండి మాత్రమే అమ్ముతారు. కానీ ఒక వారంలో దాదాపు 100 టన్నుల వెండి అమ్మకానికి రావడంతో చాలామంది ఆశ్చర్యపోయారు. %×దీజీూ% రిటైల్ డేటా ప్రకారం.. బుధవారం కిలో గ్రాముకు రూ.1,78,684 రికార్డు స్థాయికి చేరుకున్న నేపథ్యంలో ధరల కారణంగా వెండి సరఫరాలో అకస్మాత్తుగా పెరుగుదల ఏర్పడింది. గురువారం ధరలు రూ.1,75,730కి కొద్దిగా తగ్గినప్పటికీ ఈ ధర ఇటీవల కనిష్ట స్థాయిల కంటే దాదాపు 20% ఎక్కువగా ఉంది.

పండుగల సమయంలో పెరుగుతున్న గృహ అవసరాలతో పాటు లాభాల స్వీకరణ ప్రధాన పాత్ర పోషిస్తుందని ఐబీజేఏ జాతీయ కార్యదర్శి సురేంద్ర మెహతా అన్నారు. పెళ్లిళ్ల సీజన్, వింటర్ సీజన్లో వెకేషన్ లకి వెళ్లడం కోసం డబ్బు కావాలి. అందుకే తమ దగ్గర ఉన్న పాత వెండిని ఎక్కువ ధరకు అమ్మేస్తున్నారు. మార్కెట్లో అమ్మే ఈ పాత వెండిలో ఎక్కువ శాతం ఆభరణాలు, ఇంట్లోని పాత వస్తువులే అని తెలుస్తుంది. దీపావళి, ధంతెరాస్ సమయంలో కిలో వెండి రూ.1.75 లక్షలకు చేరగా.. ఆ తర్వాతరూ.1.45 లక్షలకు పడిపోయింది. ఈ మధ్య కాలంలో ధరలు మళ్ళీ పెరుగుతున్నాయి.

అయితే ఎక్కువ ధర ఉన్నప్పుడు అమ్మేసి లాభాలు పొందుదాం అని వెండి నిల్వ ఉన్నవారు ఆలోచన చేస్తున్నారు. అందుకే పాత వెండిని అమ్మేస్తున్నారు. అలాగే ఈ ఏడాది వెండి ఒక స్టార్ పెర్ఫార్మర్ గా మారింది. 2024లో వెండి కిలోకి రూ.86,005 నుండి ఇప్పుడు రెట్టింపు కంటే ఎక్కువగా ఉంది. అదే సమయంలో బంగారం కూడా దాదాపు 60 శాతం పెరిగింది.ధరలు ఈ రేంజ్ లో పెరగడం వల్ల చాలామంది ఎక్కువ ధరకు అమ్మాలని కోరుకుంటున్నారు. అంతేకాదు వెండి కిలో కు 2 లక్షల మైలురాయిని చేరుకుంటుందని భావిస్తున్నారు. ఇక 2026 మొదటి త్రైమాసికంలో వెండి కిలోకి 2 లక్షలకు ,

వచ్చే ఏడాది చివరి నాటికి రూ.2.4 లక్షలకు చేరుకుంటుందని మోతిలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లో కమోడిటీస్ రీసెర్చ్ హెడ్ నవీన్ తో అంచనా వేశారు. అయితే బంగారం తవ్వకాల్లో భాగంగా వెండిని ఉత్పత్తి చేస్తూ ఉంటారు. వెండి ఉత్పత్తి నేరుగా జరగడం చాలా తక్కువ. అంతేకాకుండా జింక్ , మైనింగ్,సీసం వంటి తవ్వకాల్లో కూడా ఉప ఉత్పత్తిగా వెండి ఉత్పత్తి చేయబడుతుంది. 2025 నాటికి వెలికి తీసిన వెండి మొత్తం 813 మిలియన్ ఔన్స్ లు మాత్రమే. అలాగే పెరూ, ఇండోనేషియాలో వెండి ఉత్పత్తి తక్కువగా ఉండగా.. రష్యా, మెక్సికోలో వెండి ఉత్పత్తి ఎక్కువగా ఉంది. అంతర్జాతీయంగా చూసుకుంటే పాత వెండితో కలిసి 1.022 బిలియన్ ఔన్స్ ల వెండి అందుబాటులో ఉండగా.. గిరాకీ 1.117 బిలియన్ ఔన్స్ లు ఉండవచ్చునని మార్కెట్ వర్గాలు అంచనా వేశారు.

# సీఎం రేవంత్ తో సల్మాన్ ఖాన్.. ఏంటి కథ?



**హైదరాబాద్  పెన్ పవర్:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి క్రీడలు, యువతను ప్రోత్సహించడంలో ముందుంటున్నాడు. గత ప్రభుత్వాలకు భిన్నంగా యువతకు పెద్దపీట వేస్తున్నాడు. నూతన క్రీడలకు మద్దతు తెలుపడంలో ఎప్పుడూ ముందుంటున్నాడు. పౌర కార్యక్రమాలలో ఆయన చురుకైన భాగస్వామ్యం.. ప్రజలతో మమేకం అయ్యే తీరు మరోసారి ప్రత్యేకంగా కనిపిస్తోంది. తాజాగా ఆదివారం రాత్రి హైదరాబాద్ లోని గచ్చి బౌలి జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఇండియన్ సూపర్ క్రాస్ రేసింగ్ లీగ్ సీజన్ 2 ఘనంగా ప్రారంభమైంది. సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీజన్ 2ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన సూపర్ క్రాస్ రేసింగ్ లోని థ్రిల్, ఎనర్జీని కళ్లారా చూసి ఫిదా అయ్యారు. ఈ వేడుకలో అత్యంత ఆసక్తికర అంశం ఏంటంటే.. సీఎం రేవంత్ రెడ్డితోపాటు బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ కూడా పాల్గొన్నారు. ఈ కలయిక సినీ, రాజకీయ, క్రీడా ప్రేమికులకు కనువిందు చేసింది. ఈ ప్రారంభోత్సవ వేదికపై సీఎం రేవంత్, సల్మాన్ ఖాన్ తో కలిసి కనిపించడం.. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకోవడం.. కరచాలనం చేసుకోవడం.. కాసేపు సరదాగా సంభించుకోవడం ఈవెంట్ కే హైలెట్ గా నిలిచింది. సీఎం రేవంత్, సల్మాన్ ఖాన్ ఒకే ఫ్రేమ్ లో కనిపించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. యువ క్రీడాకారులను ఉద్దేశించి సీఎం మాట్లాడుతూ.. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఇలాంటి క్రీడలు నిర్వహించడం వల్ల రాష్ట్రంలో క్రీడా స్ఫూర్తి పెరుగుతుందని.. యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు కూడా హాజరై సందడి చేశారు.

ఇక సీఎం రేవంత్, హీరో సల్మాన్ ఖాన్ ఒకే వేదికపై కనిపించి ఆహ్లాదంగా కనిపించడం వైరల్ అయ్యింది. ఆ ఫొటోలు, వీడియో విపరీతంగా సోషల్ మీడియాలో హల్ చల్ చేశాయి. హైదరాబాద్ లో మోటార్ స్పోర్ట్స్ రంగం ప్రాముఖ్యతను ఈ ఈవెంట్ పెంచినట్టైంది.

# కోహ్లీ ఫామ్ పై గవాస్కర్ ఏమన్నాడంటే...

- విరాట్ కోహ్లీ 100 సెంచరీలు సాధించగలడని గవాస్కర్ జోస్యం
- సౌతాఫ్రికాతో సిరీస్‌లో విరాట్ అద్భుత ఫామ్‌పై ప్రశంసలు
- 2027 ప్రపంచకప్ వరకు ఆడితే రికార్డు సాధ్యమన్న గవాస్కర్
- న్యూజిలాండ్‌తో సిరీస్‌కు ముందు విరామంపై ఆసక్తికర వ్యాఖ్యలు



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సెంచరీలు పూర్తి చేసే సత్తా ఉందని భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డాడు. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌లో కోహ్లీ ప్రదర్శించిన అద్భుతమైన ఫామ్ ను చూస్తే ఈ రికార్డును అందుకోవడం అసాధ్యమేమీ కాదని విశ్లేషించాడు. 2027 ప్రపంచకప్ వరకు కోహ్లీ తన కెరీర్‌ను కొనసాగించే సత్తా ఉందని పేర్కొన్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు వన్డేల సిరీస్ లో కోహ్లీ రెండు సెంచరీలతో సహా మొత్తం 302 పరుగులు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచాడు. ఈ సిరీస్ ముగిసిన అనంతరం స్టార్ స్పోర్ట్స్‌తో మాట్లాడుతూ గవాస్కర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. "ప్రస్తుతం కోహ్లీ ఖాతాలో 84 శతకాలున్నాయి. వంద సెంచరీల మార్కును చేరడానికి మరో 16 శతకాలు అవసరం. కోహ్లీ కనీసం మరో మూడేళ్లు ఆడితే ఇది సాధ్యమే. అతను తన బ్యాటింగ్‌ను ఎంతో ఆస్వాదిస్తున్నాడు" అని గవాస్కర్ తెలిపాడు. "2027 ప్రపంచకప్ నాటికి భారత్ దాదాపు 35 వన్డేలు ఆడే అవకాశముంది. కోహ్లీ ఇదే ఫామ్ కొనసాగిస్తే 100 సెంచరీలు పూర్తి చేయగలడు. అయితే న్యూజిలాం డ్‌తో సిరీస్‌కు ముందు నెల రోజుల విరామం దొరి కింది. ఈ గ్యాప్ అతని ఫామ్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి" అని గవాస్కర్ విశ్లేషించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పటివరకు సచిన్ టెండూల్కర్ మాత్రమే 100 సెంచరీలు సాధించిన విషయం తెలిసిందే. ఇక భారత్, న్యూజిలాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్ జనవరి 11 నుంచి జరగనుంది.


# కోహ్లీ ఫామ్ పై గవాస్కర్ ఏమన్నాడంటే...!

- విరాట్ కోహ్లీ 100 సెంచరీలు సాధించగలడని గవాస్కర్ జోస్యం
- సౌతాఫ్రికాతో సిరీస్‌లో విరాట్ అద్భుత ఫామ్‌పై ప్రశంసలు
- 2027 ప్రపంచకప్ వరకు ఆడితే రికార్డు సాధ్యమన్న గవాస్కర్
- న్యూజిలాండ్‌తో సిరీస్‌కు ముందు విరామంపై ఆసక్తికర వ్యాఖ్యలు





**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సెంచరీలు పూర్తి చేసే సత్తా ఉందని భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డాడు. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌లో కోహ్లీ ప్రదర్శించిన అద్భుతమైన ఫామ్‌ను చూస్తే ఈ రికార్డును అందుకోవడం అసాధ్యమేమీ కాదని విశ్లేషించాడు. 2027 ప్రపంచకప్ వరకు కోహ్లీ తన కెరీర్‌ను కొనసాగించే సత్తా ఉందని పేర్కొన్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో కోహ్లీ రెండు సెంచరీలతో సహా మొత్తం 302 పరుగులు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచాడు. ఈ సిరీస్ ముగిసిన అనంతరం స్టార్ స్పోర్ట్స్‌తో మాట్లాడుతూ గవాస్కర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. "ప్రస్తుతం కోహ్లీ ఖాతాలో 84 శతకాలున్నాయి. వంద సెంచరీల మార్కును చేరడానికి మరో 16 శతకాలు అవసరం. కోహ్లీ కనీసం మరో మూడేళ్లు ఆడితే ఇది సాధ్యమే. అతను తన బ్యాటింగ్‌ను ఎంతో ఆస్వాదిస్తున్నాడు" అని గవాస్కర్ తెలిపాడు. "2027 ప్రపంచకప్ నాటికి భారత్ దాదాపు 35 వన్డేలు ఆడే అవకాశముంది. కోహ్లీ ఇదే ఫామ్ కొనసాగిస్తే 100 సెంచరీలు పూర్తి చేయగలడు. అయితే న్యూజిలాండ్‌తో సిరీస్‌కు ముందు నెల రోజుల విరామం దొరికింది. ఈ గ్యాప్ అతని ఫామ్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి" అని గవాస్కర్ విశ్లేషించాడు.
అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పటివరకు సచిన్ టెండూల్కర్ మాత్రమే 100 సెంచరీలు సాధించిన విషయం తెలిసిందే. ఇక భారత్, న్యూజిలాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్ జనవరి 11 నుంచి జరగనుంది.

# కోహ్లీ ఫామ్ పై గవాస్కర్ ఏమన్నాడంటే...!





- విరాట్ కోహ్లీ 100 సెంచరీలు సాధించగలడని గవాస్కర్ జోస్యం
- సౌతాఫ్రికాతో సిరీస్‌లో విరాట్ అద్భుత ఫామ్‌పై ప్రశంసలు
- 2027 ప్రపంచకప్ వరకు ఆడితే రికార్డు సాధ్యమన్న గవాస్కర్
- న్యూజిలాండ్‌తో సిరీస్‌కు ముందు విరామంపై ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సెంచరీలు పూర్తి చేసే సత్తా ఉందని భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డాడు. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌లో కోహ్లీ ప్రదర్శించిన అద్భుతమైన ఫామ్‌ను చూస్తే ఈ రికార్డును అందుకోవడం అసాధ్యమేమీ కాదని విశ్లేషించాడు. 2027 ప్రపంచకప్ వరకు కోహ్లీ తన కెరీర్‌ను కొనసాగించే సత్తా ఉందని పేర్కొన్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో కోహ్లీ రెండు సెంచరీలతో సహా మొత్తం 302 పరుగులు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచాడు. ఈ సిరీస్ ముగిసిన అనంతరం స్టార్ స్పోర్ట్స్‌తో మాట్లాడుతూ గవాస్కర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. "ప్రస్తుతం కోహ్లీ ఖాతాలో 84 శతకాలున్నాయి. వంద సెంచరీల మార్కును చేరడానికి మరో 16 శతకాలు అవసరం. కోహ్లీ కనీసం మరో మూడేళ్లు ఆడితే ఇది సాధ్యమే. అతను తన బ్యాటింగ్‌ను ఎంతో ఆస్వాదిస్తున్నాడు" అని గవాస్కర్ తెలిపాడు. "2027 ప్రపంచకప్ నాటికి భారత్ దాదాపు 35 వన్డేలు ఆడే అవకాశముంది. కోహ్లీ ఇదే ఫామ్ కొనసాగిస్తే 100 సెంచరీలు పూర్తి చేయగలడు. అయితే న్యూజిలాండ్‌తో సిరీస్‌కు ముందు నెల రోజుల విరామం దొరికింది. ఈ గ్యాప్ అతని ఫామ్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి" అని గవాస్కర్ విశ్లేషించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పటివరకు సచిన్ టెండూల్కర్ మాత్రమే 100 సెంచరీలు సాధించిన విషయం తెలిసిందే. ఇక భారత్, న్యూజిలాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్ జనవరి 11 నుంచి జరగనుంది.


# రవితేజ హీరోయిన్స్.. ఇది అబ్జర్వ్ చేశారా?

టాలీవుడ్ సీనియర్ హీరో, మాస్ మహారాజా రవితేజ గురించి అందరికీ తెలిసిందే. హిట్టు ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేస్తుంటారు. ఎప్పుడూ బిజీగానే గడుపుతుంటారు. ఒక సినిమా సెట్స్ పై ఉండగానే మరో మూవీ స్టార్ట్ చేస్తుంటారు. ఆ షూటింగ్ జరుగుతున్న టైమ్ లో కొత్త చిత్రాలకు చర్చలు జరుపుతుంటారు. కొంతకాలంగా ఇదే ధోరణిలో ముందుకువెళు తున్నారు. అయితే రవితేజ.. సరైన హిట్ కోసం ఎప్పటి నుంచో వెయిట్ చేస్తున్నారు. వరుస సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నా.. విజయం అందుకోలేకపోతున్నారు. రీసెంట్ గా మాస్ జాతర మూవీతో థియేటర్స్ లోకి వచ్చారు. కానీ ఆ సినిమా బ్రేక్ ఈవెన్ టార్గెట్ కూడా కంప్లీట్ చేసుకోలేక చతికిలపడింది. ఇప్పుడు భర్త మహాశయులకు విజ్ఞప్తి చిత్రాన్ని సంక్రాంతికి రెడీ చేస్తున్నారు. కిషోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. జనవరి 14వ తేదీన రిలీజ్ అవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆ సినిమా షూటింగ్ ను పూర్తి చేసిన రవితేజ.. తన నెక్స్ట్ ప్రాజెక్ట్ ను పట్టాలెక్కించే పనిలో ఉన్నారు. శివ నిర్వాణ దర్శకత్వంలో మూవీకి ఇప్పటికే సైన్ చేయగా.. త్వరలోనే షూటింగ్ మొదలు కానుందని వినికిడి. అందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయట.
అదంతా పక్కన పెడితే.. ఇప్పుడు రవితేజ చిత్రాలకు సంబంధించి ఓ వార్త వైరల్ గా మారింది. అదేంటంటే.. రవితేజ సినిమాల్లో కొంతకాలంగా స్టార్ హీరోయిన్స్ మిస్ అవుతున్నారు! నమ్మడానికి కాస్త వింతగా ఉన్నా.. అందుకు కారణాలు కూడా ఉన్నా.. మాస్ మహారాజా నటించిన ఇటీవల చిత్రాల్లో నిజంగా ఒక్క స్టార్ హీరోయిన్ లేకపోవడం గమనార్హం.
భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమాలో ఆషిక రంగనాథ్ తో పాటు డింపుల్ హయతి హీరోయిన్లుగా కనిపించనున్నారు. వాళ్ళిద్దరూ స్టార్ బ్యూటీస్ కాదు. ఆషికకు హిట్స్ లేకపోగా.. డింపుల్ కు ఏకంగా సినిమాలే లేవు. ఇప్పుడు శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో ప్రియాంక భవాని శంకర్ ఫిమేల్ లీడ్ రోల్ పోషించనుంది. ఆమె క్రేజ్ కూడా అంతంత మాత్రమే. ఏదేమైనా రవితేజ ఐదారు ఏళ్లుగా ఒక్క స్టార్ హీరోయిన్ తో వర్క్ చేయలేదు. ఆయన సినిమాల్లో చేసిన తర్వాత శ్రీలీల, మీనాక్షి చౌదరి సహా పలువురు స్టార్ హోదా దక్కించుకున్నారు. రవితేజతో నటించినప్పుడు వారంతా నార్మల్ హీరోయిన్లే అని చెప్పాలి. అయితే బడ్జెట్ ల కారణంగానే హీరోయిన్ల విషయంలో మేకర్స్ రాజీ పడవలసి వస్తుందట. స్టార్ హీరోయిన్ ను తీసుకునే స్కోప్ ఉన్నా.. బడ్జెట్ వల్ల తప్పడం లేదని సమాచారం. ఏదేమైనా రవితేజ హిట్ కొడితే చాలు.. లెక్కలు మారుతాయి!!

చీరలో దేవదూతల సొగసు



ఈ లక్ష్మీ రాయ్ ఫోటోలు ఫ్యాషన్ ఎక్సలెన్స్‌తో నిండి ఉన్నాయి



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965